కదండి!" అనుకున్నదంతా అయింది. నాచెవుల్లో హోరు! ఇంతకన్నా హార్ట్ బ్రేక్ ఏముంది. "ఆమాటలు గుండె మీద సమ్మెటపోట్లులా తగుల్తున్నాయి. నాలోని శక్తిని ఎవరో పీల్చేసినట్లుంది. మెల్లగా అడుగులు వేస్తూ వసారాలోకి వచ్చాను. అక్కడ మాస్టారు కూర్చున్నట్లే ఉంది. భోరుమని ఏడ్చినా ఈ గుండె తేలికౌతుంది. కానీ నామనసు నామీద పగబట్టింది. ఒక్క కన్నీటిచుక్కని బైటకు పంపడం లేదు. నన్ను పాషాణంగా చేస్తుంది. నన్ను నిలబెట్టిన ఆచేతులేవి? అరచేతుల్లో ముఖం దాచుకున్నాను. "మాస్టారూ! వెళ్ళిపోయారా! జీవితాంతం నాకు కనపడనని ఒట్టేసుకున్నారేమో! " హృదయం గుక్కపెడుతుంది. మాస్టార్ని స్వార్ధపరులని ముద్రవేసేశాను. కానీ నా జీవితమే నా అపార్ధాన్ని తొలిగించింది. కాలం నామనస్సులోని ఆయన స్థానాన్ని చెక్కుచెదరకుండా నిలిపింది. ఊహించని ఎత్తులకి ఎదిగిన నాకుచేయూత నిచ్చిన మాస్టారుది ఆశ కాదు, నాపై హక్కు అని నామనసే బుద్ధి చెప్పింది. "అమెరికాలో ఉండడం కోసం , శాలి మెడలో తాళి కట్టిన నువ్వే స్వార్ధపరుడివని నా అంతరాత్మ గేలిచేసింది. అందుకే, ఒక్కసారి మాస్టార్ని క్షమార్పణ అడగాలనీ, ఆయన దీవెనలు తీసుకోవాలని ఆశగా వచ్చాను. నాకు తగిన శిక్షే దొరికింది.

సెల్ మ్రోగుతుంది. రాఘవ! కట్ చేశాను. నేనిక ఎవ్వరినీ చూడను. దొరికిన ఫ్లైట్‌లో అమెరికా వెళ్ళిపోతాను. లేచి బైటకు వచ్చాను. దగ్గరలో గంటల గణగణ! నాఅడుగులు అటుపడ్డాయి. నాకెంతో ఇష్టమైన గుడి. ప్రతి శనివారం వెళ్ళి దర్శనం చేసుకునేవాణ్ణి. లోనికి వెళ్ళబోయి ఆగాను. "నిన్ను వదిలి దూరం వెళ్ళిపోయాననా, ఇంత కక్ష సాధించావు." ఉక్రోషంగా ఉంది. ఓపిక లేనట్లుంది. అక్కడున్న దేవి పరిహాసిస్తుంది. కళ్ళు తిరుగుతున్నట్లున్నాయి. నోరు కొంచెం తెరుచుకుంది. మనసుని గుణపంతో పెకిలిస్తున్నంత బాధ. ఇదే మరణమా! ఫర్వాలేదు. తీసుకుపో! ఇంకేకోరికా లేదు. ఇలా సమాధి అయితే చాలు. ఎవరో తట్టడంతో లేచాను. 18,19 ఏళ్ళ పూజారి. "గుడిమూసే వేళైంది. ఎవరు మీరు," అడుగుతున్నాడు. జవాబు చెప్పాలని లేదు. "ఎవరికోసం వచ్చారు?" ప్యాంట్‌కి అంటిన మట్టి దులుపుకున్నాను. ఆఖరిసారి ఉచ్చరించాలని ఉంది. "గుర్నాధం మాస్టారు" కంఠం వణికింది. రెండడుగులు వేశాను. "మాస్టారు పట్నం వెళ్ళారు. శనివారం వస్తారు!" నాకాళ్ళు బ్రేక్ వేసినట్లు ఆగాయి. గిరుక్కున వెనుకతిరిగాను. ఆవేశంతో పూజారి భుజాలు పట్టుకుని ఊపేశాను. "ఎవరిగురించి నువ్వనేది! ఏమన్నావ్!" చిత్రంగా చూశాడు. "గుర్నాధం మాస్టారండీ! డాక్టరు రత్నమ్మగారి తండ్రిగారు!" "ఓ గాడ్" పరుగున గర్భగుడివంక వెళ్ళాను. మూసిన గ్రిల్స్ తలుపునుండి కనిపించే స్వామికి చేతులు జోడించాను. "థాంక్యూ సోమచ్"! నాగుండె మీది భారం దిగిపోతుంది. నాజీవితంలో మరపురాని క్షణంగా మిగిలేది ఇదే! నోడవుట్! "మీ పేరు, నెంబరు రాసివ్వండి. మాస్టారు రాగానే ఇస్తాను." నేను రాశాను. మళ్ళీ ఫోను రాఘువే! ఉత్సాహంగా తీశాను. బైలుదేరుతాన్నాను అని చెప్పాను. వెళ్ళబోయే నన్ను తటపటాయిస్తూ పిలిచాడు పూజారి. "అయ్యా! ఆశీర్వచనం ఇస్తాను. పదిరూపాయాలిప్పించండి," ఆకళ్ళతో అమెరికాలో అయితే లక్షలు సంపాదించగలడు. జేబునుండి నోట్ల కట్టతీశాను. "మీరు నాకు చేసిన మేలు మీకు తెలీదు. నేను వెలకట్టలేను." చేతిలో పెట్టాను. ఆశీర్వచనం తీసుకున్నాను.

"మా అమెరికా బావ వచ్చాడోయ్" రాఘువ నన్ను కౌగిలించుకున్నాడు. అతడిభార్య సుశీల పరుగున వచ్చింది. పెళ్ళికూతురు నాకాళ్ళకి నమస్కారం చేసింది. వాళ్ళందరి అభిమానానికి ఉక్కిరిబిక్కిరయ్యాను. వెంటనే సూట్ కేస్ తెరిచి, ఖరీదైన జేడ్స్ సెట్ తీసి అమ్మాయికిచ్చాను. "సుఖంగా ఉండు" దీవించాను. "చిన్నవాడేడి" అడిగాను. "శాండీ" కేక వేశాడు. అటుచూశాను. వాడి పేరు సందీప్. పోనీటైల్ బిగించిన జుట్టు, పిల్లి గడ్డం, చెవికోపోగు, బెర్ముడాపార్ట్స్ వదులుటీషర్ట్ మ్రోగుతున్న పాప్ మ్యూజిక్ కి ఊగిపోతూనే ఫ్రెండ్స్ తో మాట్లాడ్తున్నాడు. వాడ్నీ చూస్తే నాకు అమెరికా గుర్తొచ్చింది.

"యు.ఎస్ వెళ్ళాలని వాడిఆశ. మూడుసార్లు వీసా రిజక్ట్ అయింది. పంతులుగార్ని అడిగాం. మరో ఏడాది దాకా ప్రయత్నించవద్దన్నారు. రాఘవ వాక్ప్రవాహం, సుశీల చూపుల్తో బెదిరినట్లే ఆగింది. ఈలోగా నాగురించి ఎవరో చెప్పినట్లున్నారు. సంభ్రంగా నా వైపు తిరిగాడు శాండీ. "క్యాచ్ యులేటర్," స్టైల్‌గా ఫ్రెండ్స్ తో అని ఇటు వంక వచ్చాడు. "హే..యూ.. ఫ్రం యు.ఎస్?" వాడిమాటల్లో అమెరికన్ ఏక్సెంట్! "నేను నీ మామయ్యని రా, తెలుగువాణ్ణి," చిరునవ్వుతో అన్నాను. "యా..ఐనో.. మామా," పక్కనే కూర్చున్నాడు. "సో.. హౌఈజ్ అమేరికా?" వాడి మాట పట్టించుకోకుండా వాడి ముంజేయి అందుకుని చూశాను. అక్కడ ఆమెరికా జండా టేటూ.. అది చూసిన వాడి కళ్ళలో చూసాను.

చుట్టుముట్టారు. ఏవేవో వరసలు చెప్తున్నారు. అమ్మకి ఎంతో దగ్గర అంటున్నారు. నాకెవ్వరూ తెలీదు. "మాకేం తెచ్చావురా" ఒకముసలాయిన అడిగేశాడు. సుశీలని పిలిచాను. "నాబ్లాక్ సూట్‌కేస్లో వస్తువులందరికీ పంచు" చెప్పాను. ఆమాటకి నన్ను కోపంగా చూసిన సుశీల చూపులికి కన్ ఫ్యూజ్ అవుతూనే, ఇందాకటి ప్రశ్న వెంటే అంతామాయం! కాసేపటికి అంతా మళ్ళీ వచ్చారు. అందరి చేతుల్లో వస్తువులు, ముఖాల్లో నిష్టూరం. మాకు దొరకలేదనీ, మావి బాలేవని, పక్కవాళ్ళకి మంచిది అందిందని, సుశీల సరిగ్గా ఇవ్వలేదనీ, సగం దాచేసింది... నాకేం చేయాలో పాలుపోవడంలేదు. కొందరు పెద్దలు కష్టాలుచెప్పుకుంటున్నారు. వాళ్ళ కన్నీటి కధలు ఆపేందుకు డాలర్లు చేత పెట్టాల్సివచ్చింది. నాచేతిలో అప్పటికే ఏభైపైగా resumeలు చేరాయి. ఇమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్లు అంతా తీసుకున్నారు. నా తలపగిలిపోతున్నట్లుంది. నేను డాల్లరు పంచుతున్నానన్న వార్త పందిట్లో పాకింది. మరొ గుంపు నావైపు కదిలిరావడం చూశాను. "ఇక్కడే మరి కాసేపుంటే నిలువుదోపిడీ తప్పేలాలేదు. " నెమ్మదిగా లేచి పక్కకి వచ్చాను, అందుకోసమే కాచుకున్న సుశీల నా చేయిపట్టి "రండి అన్నయ్యా! ఇందాక నువ్వు ఇచ్చిన ఫోటోస్, వీడియోస్ చూస్తున్నాడు." "నాఇల్లు, వర్క్ ప్లేస్, మై వైఫ్ శాలి, మై డాటర్ పింకీ" చూపించాను. అంతే, ఇక వాడు నన్ను బంకలా పట్టుకున్నాడు. తనెంత సమర్థుడో, ఇంగ్లీశ్ ఎంత బాగ మాట్లాడి ప్రైజులు కొట్టేశాడో సర్టిఫికేట్స్ చూపిస్తూ ఋజువులు, సాక్ష్యాలతో సహా వాయించేస్తున్నాడు.

భోజనానికొచ్చాను. ఆంధ్రభోజనం తిందామనే ఆశ తీరలేదు. బిర్యానీ మంచురియా, రుమాలీ రోటీలే ఉన్నాయి. "పల్లెటూళ్ళోనూ ఈభోజనమేనా.. చక్కగా పులిహూర, పచ్చళ్ళు " సణుక్కున్నాను. క్షణంలో నన్నెవరో గీరడంతో ఉలిక్కిపడి చూశాను. "అమెరికా! " చిరునవ్వుతో నాప్లేటలో ఆవకాయి వడ్డించాడు. నీమనస్సు తెలుసుకున్నానన్నట్లు చూస్తున్నాడు. వాడి వాక్ప్రవాహం కొనసాగుతుంది. "నువ్వు యు.ఎస్. వస్తే మరిక్కడ అమ్మా, నాన్న?" ప్రశ్నించాను. పిలక ఊగేలా తల ఊపాడు శాండీ! "ఇండియన్ సెంటిమెంట్స్" చులకనగా అన్నాడు. నాకు ఒళ్ళుమండి "ఏరా, నువ్వు ఇండియన్ వి కావా?" గద్దించాను. నావంక తీక్షణంగా చూశాడు. "అది నాతప్పా? ఛాయిస్ నాదై ఉంటే అమెరికన్గా పుట్టేవాణ్ణి." ఎర్రబడ్డ వాడి కళ్ళలో నీటితెర. వాడి లాజిక్ కి నానోరు మూత పడింది.

పడుకునేందుకు నాకు "ది బెస్ట్" అన్నట్లున్న గది ఇచ్చారు. నేను సుశీలను పిలిచాను, "అమ్మ ఎక్కడ పడుకునేది?" అడిగాను. రీమోడల్ చేసిన ఆఇంట్లో, వెనక గదులు మాత్రం అలాగే వదిలేశారు. సుశీలవెనక నడుస్తున్నాను. ఆమె ఓగది తెరిచింది. పెళ్ళి సామాన్లతో నిండి ఉన్నగది. నడిచే జాగా కూడా లేనట్లు ఇరుగ్గా ఉంది. "నేనిక్కడ పడుకుంటాను." నామాటని వారించబోయిన సుశీల, ఏమి అనలేక ఊర్కుంది. సామాన్లన్నీ పక్కకి జరిపి, నాకో మంచం వాల్చింది. నేనాగదిలోని అలమారవంక నడిచాను. లోపల పాత ఫోటోలు! శివం మామయ్య, అత్తయ్య, పక్కనే అమ్మ. ఆఫోటోతీశాను. అరచేత్తో తుడిచాను. నాకెంతసేవ చేస్తున్నావు. కూతురున్నా ఇలా చేయదు, అనేది నన్ను.

సుశీల గద్గద కంఠం. తిరిగి చూశాను. "అమ్మ ఇక్కడున్నప్పుడు ఈమె కొత్త కోడలు. ఏమంత సేవ చేసుంటుంది! శాండీ అంటే ప్రాణం. నేను పోయినా నాఆత్మ వీడిలో వదిలిపోతాను. అనేది." కళ్ళు తుడుచుకుంటుంది సుశీల. "ఇది పచ్చి అబద్ధం. అమ్మ పోయాకనే శాండీ పుట్టాడు." "నేను తీర్చుకోలేకపోయినా, నాకొడుకు నీఋణం తీర్చుకుంటాడనే అనేది." నాకళ్ళల్లో సూటిగా చూసింది. నాకర్థం అయింది. జేబునుండి వెయ్యిరూపాయిల నోట్లు ఐదు తీశాను. "పట్టుచీర కొనుక్కోమ్మ" చేతిలో పెట్టాను. లెక్క చూసుకుంది. సుశీల ఒక్కసారి ఏదో చెప్పబోయింది. నేను మరొ ఐదునోట్లు తీసిచ్చాను. "నాకు నిద్ర వస్తుంది. " నిర్మోహమాటంగా అనేశాను. సుశీల మెరిసే కళ్ళతో ఆనోట్లు అందుకుంది. ఆమె వెనకే తలుపేశాను. మంచం మీద కూర్చుని అమ్మ ఫోటోని తదేకంగా చూశాను. నేను అమెరికా వెళ్ళిన కొన్నాళ్ళకి అమ్మ శివం మామయ్యి ఊరికి షిఫ్టయింది. వాళ్ళతోనే ఉండేది. డబ్బు పంపేవాణ్ణి. మామయ్య గవర్నమెంటు ఉద్యోగి. అమ్మ పాస్ పోర్ట్ వ్యవహారం అయన వల్ల ఈజీ అయింది.

ఇటు అమెరికాలో నాపెళ్ళి జరిగింది. శాలి తండ్రి రావుగారు మెడికల్ కాలేజిలో ప్రొఫెసర్. అదే కాలేజిలో క్లర్కా జాబ్ చేసేది శాలి. మేము Johnstownలో ఇంట్లోకి మారాం. మంచులో తడిసిన గులాబీలా ఉంటూందా ప్రదేశం. చుట్టు చలి. పెళ్ళయిన కొత్త! ఎంతొ రొమాంటిక్ గా, మామ్యారీజ్ లైఫ్ మొదలైంది. నెలరోజుల్లో నాకు మంచి కంపెనిలో ఉద్యోగం దొరికింది. శాలికి తెలుగు తెలిసినా, ఇంగ్లీష్ అలవాటు. నాకు ఎప్పుడూ అమ్మాయిలతో స్నేహం లేదు. నాభార్యగురించి కమ్మనికలలుండేవి. మేమిద్దరం ఒకే మనసుగా ఉండాలి! "బెస్ట్ కపుల్" గా జీవితాన్ని పంచుకోవాలని ఉండేది. పెళ్ళి తర్వాత సాధకంతో అమెరికాలో స్థానం పొందాను. ఇది నాకు నిశ్చింతని కలుగజేసింది. ఉదయం నేను, శాలి ఇద్దరం ఆఫీస్కి వెళ్ళేవాళ్ళం! నాకు రెండు గంటల డ్రైవ్. నేను వచ్చేసరికి ఎనిమిది అయ్యేది. శాలి వేడిగా శాండ్ విచెస్ చేసేది. తినగానే బెడ్రూమ్ చేరుకునేవాళ్ళం. సరససల్లాపాలు, రసభరితమైన సరాగాలతో తెల్లారిపోయేది. ఆ పరుగులలో శాలితో మనసు విప్పి మాట్లాడే సమయం లేదు. వీకెండ్స్ కి ఎవరో ఒకరు వచ్చేవారు, లేదా మేం వెళ్ళేవాళ్ళం ! బీచ్ లకీ హాలీడేలకంటూ తిరిగే వాళ్ళం! శాలి స్నేహితులు దాదాపు అమెరికన్సే! వాళ్ళ మాటలు , జోక్స్ నాకంత రుచించేది కాదు. శాలికోసం కొన్నాళ్ళు భరించాను. తర్వాత నావల్ల కాలేదు. ఈలోగాశాలి తండ్రి రిటైర్మెంట్ తీసుకున్నారు. తన తమ్ముళ్ళతో కలిసి హొటల్ బిజినెస్ చేయాలని ఆయన ఉద్దేశ్యం. సాలి తల్లితండ్రులు కెనడాకి వెళ్ళిపోయారు!

శాలికి ఫొటోగ్రఫీ ఎంతో ఇష్టం! తన ఫ్రెండ్ దగ్గరే ఫోటోగ్రఫీ నేర్చుకుంటోంది. అద్భుతంగా ఫొటోలు తీసేది. ఆమె నైపుణ్యానికి నేను ఆశ్చర్యపోయాను. డెవలప్ చేసుకొమ్మంటూ ప్రోత్సహించాను. శాలి మరింత బిజీ అయింది. రోజులు గడుస్తున్నాయి. శాలి దృక్పధానికీ, నాకూ అంతరం ఉందని అర్థం అవుతుంది. నాహృదయంలో ఒక దాహం ఉందని, నాభార్య ఒడిలోనే అది తీరగలదని చెప్పినా ఆమెకర్థం కాదు. నాచిన్ననాటి కబుర్లు, ఆలోచనలు, ఆనాటి గాయాలు, భవిష్యత్తు గురించిన కలలు అన్ని ఆమెతో పంచుకోవాలని, అమె సంగతులన్నీ నేను వినాలని తహతహలాడేవాణ్ణి. శాలికి, ఇలాటి సెంటిమెంట్స్ కీ దూరం. అమె నాతో కబుర్లు చెప్పదని కాదు. గలగలలాడే తత్వం ఆమెది. రొజుకో పదిసార్లు "లవ్యూ" అని క్యాజువల్గా అనేసేది. కానీ "మనసు" అనే కాన్సెప్ట్ ఆమెకి తెలియదు. దానికి నేనామెని తప్పు పట్టను. నేను పెరిగిన జీవన విధానంలోపెరిగి ఉంటే కనీసం నాఅసంతృప్తి ఏంటో తనకర్థం అయ్యేది. తనకి కావల్సినపుడు, గదిలోకి వెళ్ళి తలుపుబిగించుకునేది. అప్పుడు డిస్టబ్ చేస్తే చిరాకుపడేది. "ఐ నీడ్ సం స్పేస్," అనేది. ఒకరోజు మాటల సందర్భంలో తన ఫ్రెండ్స్లో హొమోసెక్స్యువల్స్ ఉన్నట్లు చెప్పింది. నేను దిగ్భ్రాంతుడిని ఐయ్యాను. "వాళ్ళ పర్సనల్ లైఫ్ తో

నాకేంటీ సంబంధం? ఆమాటకొస్తే లెస్బియన్స్, లివిన్ రిలేషన్ షిప్లో ఉన్నవాళ్ళు కూడా నాసర్కిల్‌లో ఉన్నారు," అంది. నాకు కోపం వచ్చింది. "ఆమాటకొస్తే నీగురించి చెప్తానన్న సామెత నువ్వు వినలేదా?" సీరియస్ గా అన్నాను. శాలి హర్ట్ అయ్యింది. అప్పటిదాక నావడిలో ఉన్న ఆమె దూరంగా జరిగింది. "ఇదే ఇండియన్ మెంటాలిటీ! దేన్నీ సహజంగా తీసుకోరు. ప్రేమ తప్పు, ఆకర్షణ తప్పు, పెళ్ళికి ముందు సెక్స్ తప్పు అదే పెళ్ళయితే అదో పవిత్ర బంధం మైఫుట్"! ఆమాటలకి రెచ్చిపోయాను. "యస్! పెళ్ళిపవిత్ర బంధమే! ప్రకృతికి ఎగైనెస్ట్గా సాగే ఏ సంబంధం మనం ఒప్పుకోం! సొసైటీకి ఎదురాడే ఏచర్యనీ మనం అంగీకరించం! ధర్మబద్ధమైన జీవితమే కరెక్ట్" నాకంఠం లోని పదునుకి ఆమె కళ్ళలో నీళ్ళు. "ఇప్పటిదాక ఈనాన్సెన్స్, మమ్మీడాడి చెప్పేవాళ్ళు . ఇప్పుడు నువ్వు! ఐహేట్ యూ గైస్! ఏ సొసైటీ గురించి మాట్లాడ్తున్నావు? ఇండియన్ సొసైటీనా! దిసీజ్ అమెరికా!" ఆమె కేకలకి కోపంగా లేచి భుజం గుచ్చి పట్టుకున్నాను. "షటప్" పళ్ళబిగిపున అన్నాను. నన్ను విదిలించింది. "ఐఓన్ట్! యు ఆర్ ఎ హిపోక్రాట్! అమెరికా కావాలి ఇక్కడి కల్చర్ వద్దా! నేను ఇండియన్గా పెరిగిఉండవచ్చు . బట్.. ఇలవ్ అమెరికా" విసవిసా వెళ్ళిపోయింది.

నామెదడు స్తంభించిపోయింది. శాలి మాటలు నిజమే! ఇక్కడ ఉన్నా నాలోని భారతీయతని నేను వదులుకోలేను. ఎంత స్పష్టంగా చెప్పింది.? ఆమె ఇండియన్గా కట్టుదిట్టంగా పెరిగింది. అదీ ఇష్టం లేకుండా. కానీ మానసికంగా ఆమె అమెరికనే! నామనసు చెదిరిపోయినట్టు వేదన కలిగింది. కిటికీ దగ్గర నిలబడ్డాను. నల్లని ఆకాశం. ఆచీకటి నాలో నిండిపోతుంది. కళ్ళుమూసుకున్నాను. "ద్వారం తెరుచుకుని, అదృష్టం లోనికొస్తుందని మురిసిపోయాను. అదే ద్వారం గుండా ఎంతో విలువైన మనశ్శాంతి, ప్రశాంతత నిచ్చే నైతిక విలువలు బైటకు తప్పుకున్నాయా?" ఆరోజంతా నిద్రపట్టలేదు.

ఆగొడవ మామధ్య కనపడని తెరలను దించింది. ఎప్పటిలాగ నవ్వుతూ సరదాగానే ఉంటాం. కానీ ఒక జాగ్రత్త. ఇద్దరి మధ్య హద్దు . నాకు శాలికోపం తెప్పించదు. ఆమె ఇరిటేట్ అయ్యే టాపిక్ నేను మాట్లాడను. ఈపరిస్థితుల్లో అమ్మని నాదగ్గరకి పిలిపించాను. ఆమె ఫ్లైట్ ఎక్కేముందే నాపెళ్ళి సంగతి అమ్మకి చెప్పాను. నేనూహించినట్లే పోట్లాడింది, ఏడ్చింది. అమెరికా చేరేందుకు పట్టిన నలభైగంటల్లో సర్దుకుంది. ఏయిర్ పోర్ట్లో నన్ను చూసి కన్నీళ్ళు పెట్టుకుంది. "నువ్వూ కోడలు బాగున్నారా?" నవ్వుతూ అడిగింది. "ఓ----ఫస్టక్లాస్". నేను కారు నడిపే వేగానికి అదిరిపోయింది అమ్మ. ఇంటికొచ్చాం. అమ్మ గురించి శాలికి ముందే చెప్పాను. మా అమ్మని చూసి నవ్వింది. "జర్నీ బాగ జరిగిందా?" అడిగింది. "తెలుగురాదట్రా?" అమ్మ ప్రశ్నకి నవ్వాను "అది తెలుగే"! "ఆ" ఆశ్చర్యపోయింది అమ్మ. పచ్చని పసిడిఛాయి, ఎర్రటి జుత్తు నిగనిగలాడే నునుపుతో అచ్చం అమెరికన్ లాగే ఉంటుంది శాలి. ఆరోజు నేను శెలవు పెట్టాను. అమ్మకి అక్కడి పద్ధతులన్ని చెప్పాను. "శాలితో ఏం డిస్కషన్స్ పెట్టకు నీ లైఫ్ నువ్వు ఎంజాయ్ చెయ్యి" అమ్మతో అన్నాను. అమ్మ తెచ్చిన అరిసెలు, సున్నుండలు, పూతరేకులు ఫ్రిజ్‌లో సర్దాను. "ఒరేయ్! పెళ్ళి కబురు విన్నాక , ఒక్కసారి నా చేతుల్తో అమ్మాయిని ముస్తాబు చెయ్యాలని ఆశ కలిగింది. జడ వేద్దామని మల్లెపూలు తెచ్చాను. ఆ పిల్లకి జుట్టే లేదు" నిరాశగా మల్లెపూలు అందించింది. నేనా ప్యాకెట్ కూడా ఫ్రిజ్‌లో పడేశాను. రాత్రి నా రూంలో టీ.వి చూస్తున్నాను. శాలి చిరచిరలాడ్తూ వచ్చింది. "మీ అమ్మకి ఏం తెలీదు. స్టవ్ ఎటు తిప్పాలో ఎన్నిసార్లు చెప్పాలి! ఒక బర్నర్ నుంది గ్యాస్ పోతుంది. కాసేపు ఉంటే ఇల్లు బర్న్ అయ్యేది"! నేను మౌనంగా లైమ్ జ్యూస్ తాగుతున్నాను. "బాత్రూం అంతా నీళ్ళే. ఆవిడ ఎంత గట్టిగా మాట్లాడ్తుంది. భయం వేస్తుంది--ప్యాబ్---ప్యాబ్"! సడన్గా శాలి కేకకి కూర్చీనుండి లేచి వచ్చాను. "సీ దిస్," మంచం వంక కంపరంగా చూపించింది దాని నిండా పరిచిన మల్లెలు! నవ్వొచ్చింది "హా--రిబుల్" తల ఊపే శాలిని చుట్టేశాను. "నీకు బోడిగుండు కదా! అందుకే

మనల్ని ఎంజాయ్ చెయ్యమని ఇలా చల్లేసినట్లుంది అమ్మ. మా "ఇండియన్స్" ఫస్ట్ నైట్ ని ఇలా చేస్తారు" శాలి చెవిలో చెప్పాను. "వాట్ నాన్సెన్స్" తలని తడుముకున్న శాలి, వెంటనే నవ్వేసింది. ఇద్దరం రసవత్తరమైన మూడ్ లోకి వెళ్ళిపోయాం! గొడవలు, కలయికలు, మనస్పర్ధలు, సర్దుబాట్ల సంగమం మా జీవితం! అందులో నాకున్న మిలియన్ డాలర్ల ప్రశ్న ఒకటే! "నా భార్యకి నామీద ప్రేమ ఉందా, లేదా?"

వచ్చిన కొత్తలో, నీటి బైట ఉన్న చేపలా గిలగిలలాడింది అమ్మ. ఆమెకన్నీ కంప్లైంట్లే! "ఒరేయ్, నీ పెళ్ళాం నిన్ను 'ఏమండీ' అనదు, కనీసం 'ప్రభాకర్ గారూ' అనదు. 'ప్యాబ్' అంటుందేంట్రా?" తలకొట్టుకుంది. "ఆ నిక్కర్లు వేస్కుంటుందేం! రాత్రిళ్ళు ఇంటికి రాని పనేంటి! ఆడదాన్నలా వదిలేస్తామా," బుగ్గలు నొక్కుకుంది. నేను డిష్ వాషర్లో గిన్నెలు పేస్తున్నాను. నవ్వు వస్తోంది. "నిన్న నేను చూడలేదనుకున్నావా! గదిలో కూర్చుని, సారా తాగుతుంది" కంపరంగా అంది అమ్మ. " అదిసారా కాదు. వైన్! పక్కనే, తాగుతున్న నేను కనపడలేదా నీకూ?" చేతులు నేప్కిన్ తో తుడుచుకుని అమ్మ దగ్గరగ వచ్చాను. అమ్మ లేచింది "అంటాన్రా. ఎందుకో తెలుసా! మగాడు తాగితే, వాడి ఒంటికీ, డబ్బుకీ నష్టం. ఆడది తాగితే కుటుంబానికీ, బిడ్డలకీ, వంశానికే నష్టం రా!" ఆమె చూపులోని ఆగ్రహానికి బిత్తరపోయాను. నా ముఖం చూసి అమ్మ చల్లబడింది. నన్ను కుర్చీలో కూర్చో బెట్టింది. "ప్రభా! ఇద్దరూ కలిసి భోంచెయ్యరు, సరదాగా మాట్లాడుకునే తీరికలేదు. ఎప్పుడూ పరుగులే ఎవరికోసం రా?" నాకు ఇప్పుడు నవ్వు రావడం లేదు. "మనూళ్ళో అయితే ఆయమ్మ కొడుకు, ఇంత ఎదిగాడు అని అందరూ సంబరపడ్డారు. ఇక్కడ నువ్వెంత సంపాదించినా చూసే వాళ్ళేరి? నువ్వెవరో ఎవరికి తెలుసురా? నీకిక్కడ ఏం వచ్చిందిరా?" అమ్మ కళ్ళలో నీళ్ళు ! నేను అమ్మ చుట్టు చేతులు వేశాను. నాతల నిమరింది. "ఏదో లేరా, చదువురాని పాతకాలందాన్ని నాకేం తెలుసులే. " తనగదికి వెళ్ళిపోయింది. నేను నాగదికి వచ్చాను. తన మనసులోని ఫ్రస్ట్రేషన్ అంతా చెప్పి చివరకి "చదువుకున్న"వాడినైనా నాకూ అలాగే ఉంది. శాలితో కలిసి, ఆమె వడ్డించే భోజనం చెయ్యాలి, తీరికగా కబుర్లాడుకుంటూ ఇద్దరం ఎంజాయ్ చేయాలి. పుట్టబోయే పిల్లలు గురించి కలలు కనాలి. మంచం మీద వాలాను. శాలి గుర్తొస్తుంది. తను రెండు రోజులుగా స్టుడియోలో ఉంది. ఇప్పుడామె ఫోటో గ్రాఫీ నుండి, ఆర్ట్ ఫిల్మ్ డైరెక్షనలోకి మారింది. మొబైల్ ట్రైచేశాను. స్విచ్ఛ్ ఆఫ్!

రోజులు గడిచేకొద్దీ అమ్మలో స్తబ్దత! అసలు మాట్లాడ్డమే మానేసింది. ఎప్పుడు కిటికీ దగ్గర నిలబడి ఉండేది. నేను గెరాజ్‌నుండి కార్ తీసి "టాటా" చెయ్యి ఊపేవాణ్ణి. మళ్ళా నేనొచ్చేసరికి, అక్కడే ఎదురుచూస్తుంది. ఈ నిశ్శబ్దం ఆమెకి భయం కల్గిస్తుందని అర్థం అయ్యేది. శాలి గురించి నాకాపురం గురించి ఏమీ మాట్లాడ్డం మానేసింది. ఆమె దృష్టిలో కోడలికున్న ఆకృతి వేరు, శాలి వేరు. నాసంసారం గురించి ఆమె కున్న కల తీరలేదని నాకు తెలుసు. ఇందులో శాలి తప్పులేదు, అమ్మ తప్పు అంతకన్న లేదు. "వాళ్ళిద్దరూ ఎడ్జెస్ట్ కాగలరా" అని ఆలోచించని నాదే తప్పు. అమ్మ ఇదివరకటిలాగా మాట్లాడితే బాగుండేది," అన్నాను. అంతే! చప్పన తలెత్తింది. ఆమెముఖంలో నవ్వు! "దసరాలరోజులుకదరా, ఎన్నో సంబరాలు! గుళ్ళో పూజలు, వారికథలు, నాటకాలు..." నాముఖం చూసి ఆగిపోయింది. "ఇక్కడ బాగానే ఉందిరా! కానీ, ఈ ఎసిగదులో నాకు ఊపిరాడదు. ముసలిప్రాణం! ఆరుబయలు కావాలి! పలకరించే నలుగురు ఉంటే.. ఇంకా బాగుంటుంది." చిన్నబోయిన ఆముఖం చూస్తే బాధగా ఉంది. అమ్మకి ఇక్కడేం బాలేదు. నాకు తెలుసు. కాని ఏం చేయగలను! "శివం మామయ్య కొడుకు రాఘువ పెళ్ళిట. ఫోన్ చేశాడు. మనిద్దరం వెళ్తున్నాం," అన్నాను. " ఆ".. అమ్మముఖం వెలిగిపోయింది. ఆవెలుగు చూసే నాకు తృప్తిగా ఉంది.

ఆరోజు నాకెరీర్‌లో మర్చిపోలేని రోజు . నేను చైర్మన్ ముందు ఇచ్చిన ప్రజెంటేషన్, నన్ను ప్రశంసలతో ముంచెత్తింది. నాఇమ్మీడియెట్ బాస్ నాకు శాలరీలో హైక్ ఎనౌన్స్ చేశారు. నాకు ఆకాశాన్నంటిన అనుభూతి! ఈ ఆనందాన్ని శాలితో పంచుకోవాలి. నలుగురుమెచ్చినది ఒక ఎత్తు. భార్య కళ్ళలో గుర్తింపు ఒక భర్తకు ఎంతో ముఖ్యం. ఖరీదైన హొటల్లో, మా ఇద్దరికీ టేబిల్ రిజర్వ్ చేశాను. ఇంటికి ఫోన్ చేశాను. శాలి ఇంట్లోనే ఉంది. కారులో వస్తున్నంతసేపు మనసు విహంగంలా ఎగుర్తుంది. శాలి లైన్లో ఉంది. అసలు తను జాబ్ రిజైన్ చేసేస్తే సరి. ఎటూ ప్రొఫెషన్ మారబోయింది. ఇక్కడి ఇల్లు అమ్మేసి, న్యూయార్క్లో కొనుక్కుని సెటిల్ అయ్తే, ఎక్సలెంటుగా ఉంటుంది. ఉత్సాహంగా లైనుకి వచ్చాను. అమ్మశాలిల ఘర్షణ! అమ్మ కేకలు వింటుంటే , నాఆనందం ఆవిరైంది. "సరే ప్రభా! శాల్ వెంట ఒక గుంపు వచ్చార్రా. నేనక్కడే కూర్చుని సినిమా చుస్తున్నాను. నాముందే ఒక ఆడ, మగ... అవ్వ" అమ్మకళ్ళు అవమాన భారంతో ఎర్రబడ్డాయి. "పిల్లా పాప తిరగాల్సిన ఇల్లు. ఏంట్రా ఈదరిద్రం" కమిలిన అమ్మ ముఖం చూసి తీవ్రంగా శాలి వంక తిరిగాను. "అలాటి ఫ్రెండ్స్తో దూరంగా ఉండమన్నానా?!" నాకోపానికి ఒక్కక్షణం బెదిరింది శాలి. "వాళ్ళిద్దరు వైఫ్ హబ్బీ! పెళ్ళయితే.. తప్పేలేదనేగదా నువ్వే అన్నావ్. అయినా నేను అక్కడ లేను. స్నానానికి వెళ్ళాను. ఈలోపు మీఅమ్మ చూసి గొడవ చేసింది. " ఆమె గొంతులోడిఫెన్స్ నన్ను మరింత మండించింది. "ఇంట్లో పెద్దామె ఉంది. నువ్వు ముందే చెప్పాలి" పెద్దగా అరిచాను. శాలి ఇగో హర్ట్ అయింది. "పెద్దామె? బ్లడీ ఇండియన్ హిపోక్రసి! ఈమెకి లేదా సెక్స్ పిచ్చి? ఆరోజు మన బెడ్ మీద మల్లెపూలు చల్లింది. ఎంత డైరెక్టగా మనిద్దరిని.." పూర్తి కాకముందే , శాల్ కంఠం నా అరచేతిలో చిక్కుకుంది. "మరొక్కమాట.. ఇండియాని, అమ్మని కానీ అన్నావా.. !" శాలి గిలగిలాడింది. అమ్మ కింద కూలబడి నాకాళ్లు పట్టుకుంది. "ఒరేయ్! అది కడుపుతో ఉంది. వదిలేయిరా! నాదె తప్పు! ఇంకెప్పుడు నోరు తెరవను." వలవల ఏడుస్తుంది. నాపట్టుసడిలింది. అమ్మ మాటలకి కోపం కరిగిపోయింది. శాల్ దగ్గుతుంది. గొంతు సవరించుకుంది. శాలి భుజాల మీద చేతులు వేశాను. చాచి చెంపదెబ్బ కొట్టింది. నేను పట్టించుకోలేదు. "ఆర్యూ ప్రెగ్నెంట్ "అస్పష్టంగా అడిగాను. శాలి కన్ఫ్యూజ్ అయింది. నీళ్ళు నిండిన కళ్ళతో "అవునండీ" "ఓశాలి ఐల్వ్ యూ" ఆమెని గుండెకి హత్తుకున్నాను. శాలి ఏడుస్తూ నన్ను పెనవేస్కుంది.

నాన్యూయార్క్ ప్రాజెక్ట్ కి రంగంసిద్ధం చేయడంలో నేను బిజీ అయ్యాను. వచ్చేవారం న్యూయార్క్ వెళ్ళాలి. అందుకనే రాఘవ పెళ్ళికి నా టికెట్ ను కాన్సిల్ చేసి అమ్మని మాత్రం ఫ్లైట్ ఎక్కించాను. వెళ్ళబోయే ముందు అమ్మ నా ముఖం తడిమింది. "ప్రభా! నీకు ఆడపిల్లే పుడుతుందనిపిస్తుంది. జాగ్రత్తగా పెంచు. నాకు ఇచ్చావనుకో మనూరు తీసుకునిపోతా ప్రభాకర్ కూతురంటూ. అంతా సంబరంగా పెంచేస్తారు. పట్టులంగాలు. బంగారుపట్టీలేసి మహరాణిలా పెంచుతాను. నాలుగేళ్ళు రాగానే మాస్టారి చేతిలో పెట్టేస్తాను. పెద్దచదువు చదివించి నీకప్ప జేస్తాం," అమ్మ నిలబడ్డట్టె ఉంది. ఆక్కడి కెళ్ళి నిలబడ్డాను. దూరంగా కనపడే ఇంట్లో మొక్కలు కత్తిరించే ముసలాయిన, మరే శబ్దం లేదు. పాపం అమ్మ! ఎలా భరించిందో ఈఒంటరితనాని. నిట్టూర్పు వచ్చింద్ది. డెలివరీకిశాలి తల్లి దగ్గరకి కెనెడా వెళ్ళింది, నేను న్యూయ్యార్క్ ప్రాజెక్ట్ లో బిజీ అయ్యాను. అమ్మని కొన్నాళ్ళక్కడే ఉండమన్నారు. ఆరునెలలకే అమ్మ పోయిందని తెలిసింది, హటాత్తుగా గుండె పోటు వచ్చి. నన్ను కలవరిస్తూనే పోయిందా. ఆమె బ్రతికి ఉండగా ఆఖరి చూపు నాకు దక్కలేదు. సెల్ మ్రోగుతోంది, నిద్రమత్తులోనే లిఫ్ట్ చేశాను, "ప్రభా! నేను రత్నని" మత్తు వదిలిపోయింది, "రత్న" ఆశ్చర్యంగా అన్నాను, "ఉదయం.. ఊళ్ళో పూజారి ఫోన్ చేసి నీ నెంబర్ ఇచ్చారు. నమ్మలేకపోయాను. ఆసలు ఇన్నేళ్ళు ఏమయ్యారు" ఆకంఠంలో అనందం నాకెంతో ఊరట కలిగిస్తుంది. నోట మాట రావడం లేదు. "నువ్వు మధ్యాహ్నం ఫ్లైట్లో బెంగుళూరురా, లంచ్ ఇక్కడ

చేస్తున్నావ్." రత్న మాటలకి ఆలోచించాను. "సారీ రత్నా! రేపు మాస్టార్ని చూడాలి. ఎల్లుండి రాత్రి హైదరాబాద్ నుండి, నా అమెరికా ప్రయాణం." చెప్పాను. రత్న వినలేదు, "రేపు తెల్లారి నిన్ను పంపేస్తాను. నాన్న ఊరుచేరేసరికి , నువ్వూ చేరుకుంటావ్. నేను ఎయిర్ పోర్ట్కి కార్ పంపిస్తున్నాను" కట్ చేసింది. ఆ ఆప్యాయతానురాగాలు నన్నీ క్షణమే రమ్మని తొందరచేస్తున్నాయి. నన్నంత ప్రేమగా పిలిచేది మాత్రం ఎవరు?

కానీ... రాఘవ బాధపడ్తాడేమో! అమ్మాయి పెళ్ళి సాయంత్రం! ఆలోచిస్తూనే లేచాను. రాఘవ కోసం వెతుకుతూ, వాడి రూం తలుపు వేసి ఉండడంతో "ఈ ఛాన్స్ పోగొట్టకుండా అడగండి " సుశీల కంఠం ! "ఊ... డాడ్," శాండీ మారాం చేస్తున్నాడు. "అబ్బా, మీరో ట్యూబ్‌లైట్! స్పాన్సర్ చేయించడం మొన్నటి ఆలోచన, నిన్న ఫోటోలో చూశాం. పింకి లడ్డులాఉంది. సంబంధం అడగండి. అన్ని ప్రాబ్లంస్ తీరిపోతాయి. అంతగా అయితే ఫోటో చూసి శాండీ ప్రేమించాడని చెప్పేద్దాం," తేలిగ్గా అనే సుశీల! నారక్తం మరిగింది. వీళ్ళకి శాలియే తెలీదు. పింకీని అడుగుతారా! ఒకప్పుడు ఇదే ఆశ నాకు ఉండి ఉండవచ్చు. కానీ ఇప్పుడు తండ్రి స్థానంలో ఉన్ననాకు, సహజంగాకోపం వచ్చింది. చప్పున నాగదికి వచ్చాను. రెండు నిముషాల్లో ఛేంజ్ చేస్కుని, బైటకి వచ్చాను. సూట్ కేసుల్తో బైలు దేరిన నన్ను చూసి బిత్తరపోయారు. సుశీల, రాఘవ! "అదేంట్రా బావా! సాయంత్రం పెళ్ళి...? నేను ఆగలేదు. "ముఖ్యమైన వ్యక్తిని కలవాలి," ముభావంగా అంటూనే ముందుకినడిచాను. వాళ్ళమ్మ శాండీని ముందుకు తోయడం తెలుస్తుంది. "మామ్స్.. పింకీ మెయిల్ ఐడి ఇస్తారా! ఆఫ్టరాల్ షిఈజ్ మై కజిన్," వాడి తడబాటువిని, నేను వాడి వంక తిరిగి సూటిగా చూశాను. వాళ్ళ మాటలు వినకపోతే, నిరభ్యంతరంగా ఇచ్చేవాణ్ణి. "శాండి ! పింకీ అక్కడి పిల్ల. నీకు పాతికేళ్ళు, ఇక్కడ పెరిగిన వాడివి. మీ ఇద్దరికీ స్నేహం ఎలా కుదుర్తుంది. అమెరికా గురించి నీకు బాగ తెలుసుగా! అక్కడ బాయ్ ఫ్రెండ్స్, డేటింగ్ రిలేషన్ షిప్స్.. నీకు తెలీవా?" ఈప్రశ్న అడగడం నాబాధ్యత అన్పించింది. శాండీ ముఖం కమిలింది ఒక్కక్షణం. స్టైల్ ముసుగులో దాగిన అమాయికత్వం కన్పించింది. చిన్నబోయిన ముఖంతో గబగబా తలూపాడు, "ఫర్వాలేదు మామయ్య "! నాకు చెంప పెట్టు తగిలినట్లైంది. అదే కాంప్రమైజు! వాడి భుజం తట్టాను. "పింకీ ఈజ్ ఎంగేజ్డ్"! శాండి కళ్ళలో నీళ్ళు. ఒక్కసారి చేత్తో తల సవరించుకున్నాడు. హిందీ హీరోలా ముఖం అటు ఇటు వేగంగా తిప్పి, భుజాలు ష్రగ్ చేశాడు. మునిపంటిలో దు:ఖాన్ని ఆపుకుంటూ స్మైల్ చేశాడు. "ఇట్స్ ఒకే" అంటూ పరుగుపెట్టాడు.

రత్న ఎయిర్ పోర్ట్కి కారును పంపింది. ఇల్లు చేరాను. రత్న ఎదురొచ్చింది. తదేకంగా చూశాను. అప్పటికన్నా అందంగా, హుందాగా ఉంది. "డాక్టర్ రత్న" నవ్వాను. నా చేతిని రెండు చేతుల్తో పట్టుకుంది. ఆకళ్ళ వెలుగులతో పాటు లోనికి తీసుకెళ్ళింది. శరత్ అంటే.. నామాటకి, నవ్వుతూ తలూపింది. "మన శరతే! కరణంగారిఅబ్బాయి!" "శరత్కి ఫోన్ చేశాను. సర్జరీలో ఉన్నారు. వస్తారు" ఈవార్త నాకెంతో ఆశ్చర్యం కలిగించింది. "పెళ్ళి అయ్యాక మెడిసిన్ చేశాను. శరత్, నేను క్లినిక్ పెట్టుకున్నాం. ఏడాదికోసారి మన ఊళ్ళో ఫ్రీక్యాంప్ పెడతాం. నాన్నగారి ఆదర్శాలు నిలవాలిగా. ఇద్దరు పిల్లలు సిద్దార్ధ, సీమ . బాబు ఎం. బి.ఎ, పాప కంప్యూటర్ సైన్స్. నీగురించి చెప్పు ". నాకు రత్న మాటలు వింటూంటే కలలో లాగుంది. "నావైఫ్ శాలి, డాక్యుమెంటరీ ఫిల్ముృ తీస్తుంది. పింకీ స్కూల్ పూర్తి చేసింది." క్లుప్తంగా అన్నాను. ఇంతలో సన్నగా పొడుగ్గా ఉన్న కుర్రాడొచ్చాడు. అచ్చం శరత్ లాగే ఉన్నాడు. "సిద్దార్ధ్" పరిచయం చేసింది రత్న. ఇతడు కూడా మోడర్నా ఉన్నాడు. చక్కటికి ఇంగ్లీష్ మాట్లాడుతున్నాడు. అయితే శాండిలా లేడు. "నీకు ఫారెన్ వెళ్ళాలని లేదా?" నాప్రశ్నకి తల్లీ కొడుకు నవ్వుకోవడం చూశాను. "లాస్ట్ ఇయిర్, వీడు కోరుకున్న యునివర్సిటీలో సీట్ వచ్చింది. అది కావాలని కలవరించాడు. వీసాకి

వెళ్ళాడు. ఈలోగా, నాన్నగారికి చెస్ట్ పెయిన్ వచ్చిందని తెలిసి, ఇంటర్వ్యూ వదిలి వచ్చేశాడు... " రత్న మాటలకి సిద్ధార్థ వంక చూశాను. చిన్నగానవ్వాడు సిద్ధూ. "తాతగారంటే నాకు ప్రాణమండి. ఆసీట్ ఆయనకన్నా ఎక్కువకాదు. ఇప్పుడు ఇండియాలోనే చదువుతున్నాను." అతడి మాటలకి మెచ్చుకోకుండా ఉండలేకపోయాను. మొహమాటంగా చూశాడు సిద్ధు. మనం ఏమి చేసినా సంతోషంగా ఉండడానికే! సరి అయిన నిర్ణయం తీసుకోకపోతే, మనఛాయిస్ ముందు ముందు మనకే నచ్చకపోవచ్చు. అప్పుడు, "వీ కాన్ట్ గెట్ బ్యాక్" సిద్ధు మాటలు పాటల్లా ఉన్నాయి. సిద్ధు వెళ్ళిపోయాడు. "ఎంత మెచ్యూరిటీ! తన ప్రయారిటీ ఏంటో నిర్ణయించుకోవడంలోనే గెలుపుంది." నామనసు చెప్తుంది. పింకీ గుర్తొచ్చింది.

"పప్పా! నేను నాఫ్రెండ్తో కలిసి ఉంటాను. అతడు అమెరికన్. రెండునెలలుగా మేం ఈ విషయం ఆలోచిస్తున్నాం!" పింకీ నానెత్తిన పిడుగు పడేసింది. విరిసీ విరియని మొగ్గ. పధ్నాలుగేళ్ళ పిల్ల. కొట్టనా, తిట్టనా, దండించనా? ఎంతో జాగ్రత్తగా పెంచుతున్నాననుకున్నాను. గుండెలు బాదుకుంటూ ఏడ్వాలనే ఫ్రస్ట్రేషన్! పిచ్చి పట్టినా బాగుండు. శాలి గత ఎనిమిది నెలలుగా ఆస్ట్రేలియాలో ఉంది. వెంటనే ఫోన్ చేశాను. "ప్యాడ్! నేనే చెయ్యాలనుకుంటున్నా. నేను తీసిన షార్ట్ ఫిల్మ్కి అవార్డ్ వచ్చింది. "ఆమె కంఠంలో సంతోషపు అల! నేను ఈ వార్త చెప్పాను. శాలి కూడా అవాక్కైంది. అప్సెట్ అయింది. "నేను పింకీతో మాట్లాడ్తాను." ఫోన్ పెట్టేసింది. అరగంట తర్వాత నాతో మాట్లాడింది శాలి. పింకి నిర్ణయించుకుంది. మనమాట వినదు. ఫోర్స్ చేసేందుకు లేదు. పోలీస్ వాళ్ళ వైపే ఉంటారు." శాలి కంఠంలో వణుకు, ఆమె ఎంత డిస్టర్బ్ అయిందో చెప్తుంది. నాప్రాణం లాగేస్తున్న ఫీలింగ్! అయిపోయింది. ఈ సంస్కృతి, చాపకిందికి నీరులా నన్ను ముంచేసింది. నాబిడ్డని కాటు వేసింది. "పోనీ ఆ పిల్లాడి కాళ్ళు పట్టుకుని పెళ్ళి చేస్తాను." ఫ్రీజ్ అవుతున్న దు:ఖం గుండె కలుక్కుమంటుంది. "పెళ్ళా? షి ఈజ్ హార్డ్లీ ఫోర్టీన్! ఆపిల్లాడికి థర్టీన్ " నాకు మతిపోతుందనేంత అలజడి! శరీరంలోకి రక్తం మరిగిపోతుంది. ఆవేడికి ఈక్షణమే చచ్చిపోతానన్న భయం . "ప్యాడ్! నేను తీయిబోయే నెక్స్ట్ ఫిల్మ్ సబ్జెక్ట్ ఇదే! ఎందరో యూత్ని కలిశాను. వాళ్ళు దీని గురించి ఆలోచిస్తారు," నాకు చెవులు మూసుకోవాలనుంది. "నా బంగారు తల్లి... ఏ ప్రెగ్నెన్సీనో వస్తే , ఏ జబ్బు బారినో పడితే"? "నేను పింకితో మాట్లాడ్తాను." అప్పటికే శాలి సర్దుకుంది. ఆమె స్థితప్రజ్ఞురాలు! కానీ నేనలా కాదే! టిపికల్ తండ్రిలా ఆలోచిస్తున్నాను. నాకు కన్నీళ్ళు కావాలి. లేదా ఈ గుండె బరువు దిగదు. "అమ్మ! పింకీని తీసుకుపో నానుండి దూరంగా తీసుకుపో. పట్టులంగా, మువ్వల పట్టీలతో పెంచు. విద్యాబుద్ధులు చెప్పమని మాస్టారుకివ్వు పెళ్ళిచేసి అత్తారింటికి పంపు" హిస్టీరిక్గా అరుస్తున్న నన్ను భయంగా చూసే పింకీ! స్పృహ తప్పింది. లేచేసరికి నాబెడ్ మీద ఉన్నాను పక్కన శాలి ఉంది. "పింకీ..." అడిగాను. "వెళ్ళిపోయింది. నాకళ్ళూ మూతలు పడ్డాయి. నాలుగురోజులకి కోలుకున్నాను. పదిరోజులుండి, శాలి ఆస్ట్రేలియావెళ్ళిపోయింది. వెళ్ళేముందు ఎప్పటిలానన్ను కౌగిలించుకుని ముద్దు పెట్టింది. "లవ్యూ ప్యాడ్"! నామనసు డోర్ ముందే, ఎప్పుడు పింకీ వస్తుందా అనే ఆశ! "పప్పా, ఐయాం బ్యాక్" అనాలనే ఆలోచన!

"ప్రభా! నీకిష్టమైనవన్నీ చేశాను," రత్న వడ్డిస్తోంది. గోంగూరపులుసు, దోసకాయపప్పు , బంగాళాదుంప వేపుడు. ఇన్నేళ్ళ ఆకలి ఈశ్రద్ధకే తీరిపోతుంది. నోట్లో పెట్టుకోబోతున్నాను. "ఆగాగు" గాజు ప్లేట్లో బూందీ లడ్డులున్నాయి. అప్పుడే చేసినట్లు తాజాగా, నులువెచ్చగా! గాజులు చేయి వడ్డించేభోజనం ప్రశాంతత నిండిన ఇల్లు, ప్రేమతో చుట్టు ముట్టే పిల్లలు.. ఇంతకన్నా జీవితంలో ఏం కావాలి! రత్న సమక్షంలో ఊరట! నాబాధలన్నీ మర్చిపోతున్నాను. సాయంత్రం ఆరు దాటింది. చీకటి పడుతోంది. నేను, రత్న బాల్కనీలో ఉన్నాం. అక్కడున్న ఉయ్యాలలో కూర్చున్నాను. రత్నని చూస్తూ కళ్ళు

మూసుక్కున్నాను. ఇండియా వచ్చినప్పటి నుండి చేస్తున్న ప్రయాణాల అలసట ఇప్పుడు తెలుస్తుంది. కడుపు నిండిన సంతృప్తి, మనసుకి కలిగిన నిశ్చింత, నిద్రగా వస్తున్నాయి. "శరత్ మెడిసిన్లో ఉన్నప్పట్నుండి, నాకు ఉత్తరాలు రాసేవారు. ఒకరోజు పెళ్ళికి జవాబిచ్చేముందు, నాన్న అడిగినట్లు అడగవాని... నేనే... మూర్తి చేత అడిగించాను." నానిద్ర ఎగిరిపోయింది. చప్పున లేచాను. నావంక చూడ్డం లేదు రత్న . "ఆడపిల్లని. మనసు బైట పెట్టాలంటే, సిగ్గనిపించింది. నాన్న అడిగితే నువ్వు కాదనవనీ----" ఆగిపోయింది. రత్న నన్ను--ప్రేమించిందా! పూలసౌరభాన్ని మోసుకొచ్చే పవనం నన్ను తాకినట్లుంది. "అంటే--మాస్టారు--" తడబడ్డాను. రత్న ఖంగారుగా చూసింది. "నాన్నకి ఈ మాట, ఈనాటికీ తెలియదు"! నా మనసు ఉక్కిరిబిక్కిరౌతుంది. ఒక కన్నె హృదయం నన్ను కోరుకుంది నా భార్య ప్రేమనైనా పొందలేదే అని తపించిన నన్ను ఒకనాడు రత్న కోరుకుంది. చేజేతులా ఆమె అందించబోయిన ప్రేమ భాండాన్ని తిరస్కరించిన దురదృష్టవంతుణ్ణి. నేను అటు మాస్టార్నీ దూరం చేసుకున్నాను. నామనసులో మధురాను భూతి హృదయంలో పన్నీటి వాన! ఆమె ఆనాటి ప్రేమ గురించి ఏమైనా మట్లాడితే బాగుండు నాకోసం బాధపడిందా, ఆ కబుర్లు వినాలన్న తపన రేగుతోంది. "ఏంటో చిన్నతనం!" కాసేపు మౌనంగా ఉన్న రత్న నావంక చూసి నవ్వింది. "నీ జవాబు తెలిసింది. శరత్కి నా అంగీకారం చెప్పాను . ఆ తర్వాత జీవితమే మారిపోయింది. చాల హ్యాపీగా ఉన్నాం ఈ మాటలు పాలపొంగులా క్షణం క్రితం ఎగిసిన మనసు మీద నీళ్ళు చిలకరిస్తున్నాయి. నిరాశ ఆవరిస్తుంది. ఈరోజు ఎంతో అందంగా ఉంది. ప్రక్కపక్కనే నేను, రత్న. ఎదురుగా చందమామ. కానీ ఆనాటి కాలం మా మధ్య లేదు. కదిలివెళ్ళిపోయింది. ఇప్పుడు ఇంత మధురక్షణం మధువులేని మందారంలా రసవిహీనంగా ఉంది. కారణం నేనే! ఆమె మనసులోని ప్రేమని మొగ్గలోనే త్రుంచేశాను. లేదా, అదిపుష్పించి నందనవనమై మా ఇద్దరి జీవితాలనీ పచ్చదనంతో నింపేసేది.

రత్న ప్రేమ గురించి ఆరోజు తెలిసినా ఆనాటి పరిస్థితిలో నా నిర్ణయం మారేది కాదేమో! కానీ, కనీసం రత్న ప్రేమించిందన్న అనుభూతి ఇన్నేళ్ళుగా నా వెంట ఉండేది! టకటక బూట్ల శబ్దం! "ప్రభా"! చూశాను. చెవుల పక్క నెరసిన జుట్టు. హుందాగా, అందంగా శరత్! నన్ను కౌగిలించుకున్నాడు. "ఏడాదికోసారి యు.ఎస్ వస్తాంరా. నీ ఎడ్రెస్ తెలీదు. ఇకనుండీ కలుద్దాం," నాతో మాట్లాడ్తూనే రత్న వంక తిరిగాడు. "ప్యాకింగ్ చెయ్యి! ఢిల్లీలో మెడికల్ కాన్ఫరెన్స్ ఎటెండ్ కావాలి. రెడీ అవ్వు! క్విక్," అన్నాడు. "ఓగాడ్! ఇంత సడన్ గానా," అంటోంది రత్న. రెండు నిముషాలు వాళ్ళా చర్చలో మునిగిపోయారు. శరత్ను చూస్తున్నాను. రత్న నాకివ్వబోయిన స్థానాన్ని వదులుకున్నాను. ఇప్పుడది శరత్ది. ఇకనా ప్రమేయం ఒక హద్దు వరకే! "సారీ ప్రభా! మేం ఈ రాత్రికే ఢిల్లీ చేరుకోవాలి! నువ్వు హాయిగా పడుకుని రేపు ప్రొద్దున వెళ్ళు! సిద్ధూ, పాప నీకు కంపెనీ ఇస్తారు." క్షమార్పణం చెప్పింది రత్న. గంటకల్లా వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. నా మనసు మరింత బరువెక్కింది. రత్నని చూసినప్పటి ప్రశాంతత ఇప్పుడు లేదు. రత్న, శరత్, సిద్ధార్ధ -- అందరూ నేనేం కోల్పోయానో చూపిస్తున్నట్లుంది. ఇప్పుడు "నాకెందుకు ముఖం చాటు వేశావ్," అని మాస్టారడిగితే? అసలు నేను ఇండియా రాకపోతే బాగుండేది మరింత అప్రశాంతతని మూట గట్టుకెళ్తున్నాను!

ఊరు చేరుకున్నాను. టాక్సీ ఇంకా ఆగకముందే "వెల్కం" అన్న బోర్డు పట్టుకున్న స్కూలు పిల్లలు. ఆశ్చర్యంగా దిగాను. నా మీద పూలరేకుల వర్షం! "అసలు నాకోసమేనా" అడగబోయేనాకు, పదడుగుల దూరంలో మాస్టారు! వృద్ధాప్యంతో వడలినట్లున్నా, కడ్డీలాటి శరీరం! "మాస్టారూ" గుండె నుండి గొంతు దాక వచ్చి ఆగిన దుఖం, స్వరాన్ని

బైటకు రానీయ లేదు. "ప్రభా" చేతులు చాచారు. ఆయన భుజం మీద తలవాల్చాను. గుండె పగిలేలా ఏడిస్తే ఎంతబాగుండు! నన్ను విడదీశారు. నా చెంపలు తడిమారు "ఇది నీ స్కూలే" ఆయన మాటకి ఇంకా ఆశ్చర్యం! "నువ్వు చదివిన స్కూల్ మూతబడింది. స్తోమత గల అందరూ పక్క ఊళ్ళు పంపి చదివించుకున్నారు. పేదవాళ్ళ గతేంటి? అని బాధపడ్తుంటే, అమెరికా నుండి నువ్వు పంపిన చెక్ అందింది." ఆగిపోయాను. "రత్న మెడిసిన్--" అడిగాను. "ఆమె భర్త చేయించాడు. ఇదుగో, ఇలాటి పేద పిల్లల కోసం, స్కూలు ప్రారంభించాను వాళ్ళకి బట్టలు, బుక్స్ కొన్నాను. నీలాటి దాతలు ఇంకా కలిశారు. ఈనాటికీ ఈస్కూలు నడుపుతున్నాను ఏడాదికి, ఒక పదిమందిని పదవతరగతి రాయిస్తాను." మాస్టారి మాటలకి విస్మయంగా ఉంది. ఆ పిల్లలని చూస్తుంటే ఒక సంతృప్తి. నన్ను ఒక స్టేజి మీదకి తీసుకొచ్చారు. పూలమాల వేశారు. స్వీటు నోట్లో పెట్టి, కుర్చీలో కూర్చుండబెట్టారు. "సైలెన్స్" వణుకుతున్న మాస్టారు కంఠానికి అంతా నిశ్శబ్దం. "ఈయన, ఈ ఊరి బిడ్డ బురదలో పుట్టిన కమలంలా, కష్టాల నుండి ఎదిగాడు. ఇప్పుడు," అంటూ నావైపు వంగి, "ఏ కంపెనీ నాన్నా," అడిగారు మాస్టారు. చెప్పాను . "ఆకంపెనీలో పెద్ద ఉద్యోగం మనందరికీ గర్వకారణం! మీ అందరికీ ఆదర్శం! మీరూ తనలా ఎదిగేందుకు విజేతలుగా నిలిచేందుకు ఓ సందేశం ఇస్తారు" చప్పట్లు! మాస్టారు కూర్చున్నారు నా నరనరంలో ఒక కంపనం! ఏదో మార్పు! లేచి నిలబడ్డాను. పిల్లల వంక చూశాను. మిలమిల లాగే కళ్ళతో నన్నే చూస్తున్నారు. "ఈ భావిభారతి పౌరులకి నేను ఆదర్శమా? నాది ఎదుగుదలేనా? నేను విజేతనా?" నా కాళ్ళు వణకసాగాయి. ఫారెనర్సతో అనర్గళంగా మాట్లాడే నా గొంతు పెగలడం లేదు. శరీరంలో గగుర్పాటు! ఉదరంలో కలవరం! ఒక్కసారి విరుచుకుపడ్డ అలలా దుఖం నా గుండెని దాటింది. చెక్కిళ్ళు పెదవులు అదిరిపోతున్నాయి. తలదిప్పి మాస్టార్ని చూశాను. నవ్వుతూ తలూపారు. అప్పుడు పొంగింది .. ఇన్నాళ్ళు నాలో సమాధి అయిన కన్నీటి గంగ! ముత్యమై రాలింది తొలిభాష్పం! "మాస్టారూ," అంటూ కింద కూలబడి పోయాను. పిల్లలు బిత్తరపోయారు. మాస్టారి సైగతో అవతలకి వెళ్ళారు. నన్ను దగ్గరికి తీసుకున్న మాస్టారి చేతుల్లో ఒదిగిపోయాను. "ఓడిపోయాను మాస్టారూ! సిరిసంపదల మధ్య విరాగిగా మారాను. నా కూతుర్ని అమెరికాకి ధారపోశాను. ఆదేశంలో ఇమడలేను, ఈ దేశం నన్ను మర్చిపోయింది. ఇక్కడ నాకు ఎవరూ లేరు, మాస్టారూ," కన్నీటి ధార నన్ను నిలవనీయడం లేదు. చాలాసేపటికి ఆ ఉధృతం తగ్గింది. మాస్టారు నాకు మంచినీళ్ళు పట్టించారు. నా బాధంతా ఆయనతో పంచుకున్నాను. నా వీపు నిమురుతున్న మాస్టారి స్పర్శ పెద్ద ఆలంబనగా ఉంది. "ప్రభా! వ్యక్తి తన తెలివినీ, సమర్ధతని ప్రపంచం మొత్తంలో విస్తరింపచేయొచ్చు. కానీ, తన మూలం ఎక్కడున్నదీ మరచిపోకూడదు. నా భాష, నా దేశం అన్నది ప్రాంతీయ తత్త్వం కాదు నాయనా! ఆ భావమే నీ అస్థిత్వం! నువ్వెవరో ఈ ప్రపంచానికి చాటి చెప్పేది ఆ మూలమే! తనని ఎగురవేసే చేతితో బంధం తెంచుకున్న గాలిపటం, గగన విహారం చేయగలదా? నీలోని వేదనకి కారణం తెలుసుకో. జీవితంలో సిసలైన కాంతి ఏంటో తెలుసా? ఆనందం! ఆ కాంతి పుంజాన్ని చేత చిక్కనీయకుండా, మన ఆశలు, స్వార్థం, అజ్ఞానమే మనకి సంకెళ్ళు వేస్తాయి. బందీని చేస్తాయి" మాస్టారి మాటలకి ఉలిక్కిపడ్డాను. కాంతిపుంజం--- ఆనందం---బందీ--- నా కల గుర్తొచ్చింది సంభ్రమంగా తలెత్తాను. మాస్టారు నా తల మీద చేయివేశారు. "ఇన్నేళ్ళు అమెరికన్ గా పెరిగిన నీ కూతురు, తనకి తెలియని భారతీయతని ఎలా పాటించగలదు? ఆమెని అమెరికన గానే ఉండనీయి. కానీ, ఆ దేశంలోనూ, అద్భుతమైన కుటుంబవిలువలు, శాశ్వతమైన అనుబంధం పాటించే వాళ్ళున్నారు. పింకీకి కౌన్సిలింగ్ ఇప్పించు, తప్పక మారుతుంది." మాస్టార్ని చూస్తుంటేనే ధైర్యం వస్తుంది. పింకీ జీవితం చక్కబడుతుందన్న ఆశ, అంకురంలా మనసులో మొలకెత్తింది. చిన్నప్పటిలా చేతులు కట్టుకుని, తలూపాను. "నువ్వు భారతీయుడివి. ఈ భూమికి నువ్వు తెలుసు. నీలో

ఉన్నది ఈ మట్టి సువాసనే! ఈ దేశానికి నీ అవసరం ఉందిరా. నీ నీడన తలదాచుకునే పేదలు, ఆర్తులు, బలహీనులు ఎందరో! నీ చేయూతను ఇచ్చి చూడు. ఆ సేవ నిన్ను పరిపూర్ణం చేస్తుంది. నీ భార్యాపిల్లల్ని నిన్ను సంతోషసంరంభంలో ముంచెత్తుతుంది. మీ అందరినీ ఒకదరిచేరుస్తుంది!" నా కళ్ళలో ఆనందభాష్పాలు. చెక్కుక్ తీశాను. చెక్ రాసి మాష్టారు కందించాను. "ఇరవైమంది ఇంజనీరింగ్ చదవచ్చు," నవ్వారు. నా హృదయంలో సంతృప్తి! "ప్రతి ఏడు పంపిస్తాను మాష్టారూ," ఆయనకి పాదాభివందనం చేసి కదిలాను. పిల్లలు చుట్టు ముట్టారు. నా చేతిలో పేపర్లు పెట్టారు. చకచకా చూశాను. మామిడికాయ, కొబ్బరిచెట్టు, కొండల్లో సూర్యుడు, ద్రాక్షగుత్తి. "గుడ్" అని ప్రశంసించాను. "రాజూ!నీ డ్రాయింగ్ ఇవ్వరా" ఒక కుర్రాణ్ణి ముందుకు తోశారు. సిగ్గుగా అందించాడు రాజు. ఆ కళ్ళలో నాకు నచ్చుతుందనే కాన్ఫిడెన్స్! ఆసక్తిగా చూశాను. పెన్సిల్తో గీసిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ! ఈసారి నాకు కోపం రాలేదు. 'నీ శృంఖలాలు తెగిపోయాయి. నువ్వు స్వతంత్రుడివి' అని ఎలుగెత్తి చాటుతున్నట్లుంది. నా పెదవులపై చిరునవ్వు! రాజు తల మీద చేయి వేశాను. "త్వరలో తిరిగి వస్తాను" అప్రయత్నంగా అనేశాను. "An individual's success should be measured in terms of the contributions the individual makes to his fellow beings" మాష్టారి మాటలు మనసులో ప్రతిధ్వనిస్తుంటే, అందరికీ వీడ్కోలిస్తూ చేయి ఊపాను

---



ATA 2008
Competitions
II Prize Winner
STORY
$100

# And Buddha Said ..

Apurva Iyengar

I have been living in the city of Hyderabad since months. My family (generations together) preferred Hyderabad to other metropolitan cities as it was a little peaceful and people seemed to be chilled out and sweet. I spent all of my life here, at the heart of the city. I have seen almost all parts of the city. It is certainly a place worth a visit. And believe me, the hyderabadi tehzeeb reflects in the way people treat you here. I never starved here. You must have relished chat at the famous Gokul Chat in Koti (a crowded shopping area in Hyderabad). The chat made here is awesome! I survive here only because of the generosity of the chat lovers and the paav bhaji maker. He always feeds me with leftover bread. And when I look at the little kids around, they start playing with me and feed me some chat in the end. They fondly call me champu. And yes… my mom loves the place as well. Oh! for those of you who haven't visited the city, let me introduce you to Hyderabad. The city of Nizams strewn with half white creamy pearls, bluish green Hussain's ambience, colourful lac bangles, golguppa and people with lite lo attitude!

But friends, the same place today is strewn with flesh, blood ambience, broken bangles, broken hearts, headless kids, hands cut off bodies yet clinging to plates of cutlet. I do not know how it all happened. I was loitering in the lane behind. I came running to the spot when I heard the big noise. All I could see was flesh and blood. Tears rolled down my eyes as the sounds of laughter of little kids gulping down scoops of vanilla and chocolate was overcome by the evil laughter of a demon. I never believed that ghosts and demons existed. I always thought they existed in stories. Yet, today my doubts vanished into thin air. The demon had attacked! Yes, the invisible demon was here. I am sure he possessed diabolical powers. I could only hear him before he disappeared.

I just did not know what to do. I ran helter skelter, trying to find Bhola, the paav bhaji (chat item) maker. I found bodies of unknown human beings, my doggie friends, birds, cats all dead. I found Ramu, the icecream vendor half burnt. Santosh, the bhelpuri vendor was stuck to the stove, headless. Little Chintu and Meenu were faceless. They still held plates of food in their hands. Finally as I sniffed through the piles of bodies, I smelled Bhola's body. I could only find his head. The rest of the body was burnt. I could not bear the sight. I howled and cried. How I wish I could fight and kill the invisible demon. It angered me and I barked loudly, challenging the invisible demon to fight me if he dared to!

How ghastly was the scene! If only I was a human being, I guess I would have managed to shoot out the devil. Oh, it is all if I were a man. Just then, people started pouring in and drove me aside. I made way so that they could find their kin. The police and people started filling a bus with all the injured and dead. I jumped on to the bus. It was here that I overheard them talking. From what I heard I could make out that it was a demon called bomb. Oh, now I know whom to find to avenge the death of my Bhola. Just before this fact sunk in, I heard the people mention that the bomb was blown by a group of terrorists. Oh that was a new term for me. Suddenly I recollected, just a few months ago, I had lost my grandmother in the Mecca Masjid blasts. Well, now I know how these ghastly incidents took place. How I wish I were the CBI officer's sniffer dog. I would be trained to serve my nation and motherland. I lived a carefree life in the chat bhandar roaming around doing nothing. How I regret wasting precious

years of mine. Well, I was lost in my own thoughts when the bus halted at the general hospital. The patients were immediately shifted. And lo, there were not enough doctors to treat them! The hospital was a sad scene. How I wish I were a doctor so that I could treat some of them at least. This reassured that, my life in the city of Hyderabad was worthless. I could do nothing. I was of no use to living kind.

All of a sudden, I realized that I had forgotten my own family in all this frenzy and mayhem! I rushed back immediately to the terror struck place of bloodshed. A few meters away from the chat centre lay some dead birds and dogs. I started shaking all over. I feared to sniff them. I mustered all my courage, prayed God and sniffed out mom. Yes, she was alive. I found her badly injured, yet breathing. I cried out for help. There was no ambulance. No bus. No men. The street wore a deserted look. How I wish I were God and protected my family here! Mom recognized me. She blessed me and breathed her last. I wailed and moaned. I walked through the empty desolate streets of Koti, gazing into emptiness. It was then that I met my friends. They huffed and puffed as they ran towards me and were glad to find me alive. They narrated another incident where a bomb blast took place in a park near by. This enraged me. Two bombs… 100 lives… and I am helpless to protect my hometown!

I had hurt myself in this tumult of violence. My left limb was bleeding. I started limping towards Hussain Sagar. The whole necklace road was cordoned off. Vehicles were restricted. Nobody noticed me. I silently walked towards the lake and stared at the huge Buddha statue. I asked him: "Hey you, were you not a witness to all this ? Standing in the centre of the lake watching the whole city… Could you not have stopped the bombs from exploding and saved my family, Bhola, Meenu, Ramu and all the others?" I wailed, as I knew that stones don't talk. If only I were a watch dog, big enough to watch my city and fight off demons!

As I stared at the statue in the dead night, a miracle occurred! Buddha cried! Tears rolled down the statue. I immediately got onto a boat which was all set to head to the statue. The boat did not budge as there were no people, nor the boats men. I was helpless and looked to Buddha for help! One long gaze at the statue strengthened me. I was filled with a sense of dare. And believe me, I dared to jump. One two three… I jumped and tried swimming. I knew I was sinking, but I had to reach Buddha and talk to him. I struggled until a piece of wood came floating towards me. I climbed onto it and there he was… Buddha smiling! I soon limped towards him and settled down at his feet and looked up. Yes, Buddha was, in fact, breathing. His eyes were half open. He spoke! "Little doggie, I have been a witness to many more such acts of terrorism. If only those terrorists realized that they were killing their own kind and brotheren, this wouldn't have happened." I was shocked! Terrorists were human beings? I did not know! I only thought they were demons, evil, and do not belong to mankind. This was an eye opener! I asked Buddha, "Why can't you talk and warn the men here, just the way you talk to me?". Buddha said, "Little one, they do not understand my language of peace and non-violence. I am just so glad you at least thought of the people, mankind, animal friends and all. God bless you, dear. I am a stone statue. I can't do much. People can emulate me at the most." This was when a sense of patriotism grew in me. I just then decided that I would join the Sniffer dogs in the police and serve my country. By then, I was lying in a pool of blood. The bleeding limb was paining me. I had lost lot of blood. I felt my end was near. I looked up and the stars stared back. I looked around and found the whole city gripped in fear howling at me. The waters reflected my thoughts. I had done nothing to cause all this bloodshed. Then, why this sense of remorse? Perhaps, it arose from the fact

that I had done nothing to save my people. My heart felt the guilt of realization. My eyes twinkled as I dreamt myself, serving as a sniffer dog in the C.B.I. How I wish I were an angel to wipe away terror, all in one stroke! How I wish…

*When I (author) visited Buddha the next day, he narrated the story of little Champu. He told me that little Champu breathed his last at his feet. His last words were these, said Buddha, "I trust the people of Hyderabad. I know they will not leave the situation as it is. I am sure they will fight out terrorism. I request my fellow doggie friends to join the C.BI. and other departments where we can serve as honest, loyal sniffer dogs. We should help our friends, human beings to fight terror. The incidents today inspired me and hope my realization inspires others . Jaihind"*

---



తెలుగు చిత్రసీమలో మత్తేభం రంగారావు
అద్భుతమౌ చిత్రాలవి ఎన్నటికీ మరవరావు



ఇలకు తెచ్చిన సిరివెన్నెల ఈ సీతారామశాస్త్రి
చిత్రగీత రచనల్లో కోటలు కట్టిన మేస్త్రి

# అమ్మమ్మతో అమెరికా ప్రయాణం

## K. వీరభద్ర శాస్త్రి

ATA 2008
Competitions
II Prize Winner
STORY
$100

"శాస్త్రిగారూ! పోస్ట్ "

"ఆ! వస్తున్నా" అంటూ నేను వెళ్ళి కవరు తీసుకున్నా

పోస్టుమేన్ నిలబడే వున్నాడు. నాకుతెలుసు వాడెందుకు నిలబడ్డాడో. వచ్చిన వుత్తరం అమెరికాలో వున్న మాచిన్నబ్బాయి దగ్గరనుంచి. అందులో తప్పకుండా డాలర్ల చెక్కు వుంటుందని వాడికెరుకే. జేబులోంచి అయిదు రూపాయలు తీసి ఇచ్చా. నాకో మిలటరీ సాల్యూట్ కొట్టి వెళ్ళిపోయాడు.

"ఏమిటి చిన్నాడి దగ్గరనుంచా?" అంటూ మా ఆవిడ వస్తూ అడిగింది.

"అవును! నీకెల్లా తెలుసు?" అన్నా కవరు చింపి లోపల వుత్తరం తీస్తూ

"సరే! అమ్మ పుట్టిల్లు మేనమామకుతెలియదా అన్నట్టు. డబ్బాలో పడెయ్యకుండా మిమ్మల్ని పిలిచి ఇచ్చినప్పుడే అర్థమైంది. ఐదు రూపాయలిచ్చారా?" అంటూ కవరులోపల ఫొటోలు, చెక్కు తీసి, "ఇదేమిటి రెండువేల డాలర్లకు చెక్కు పంపాడు? మీరెమన్నా పంపమని అడిగారా?"

నేనోసారి ఆవిడ మొహంలోకి చూసి "నీకో శుభవార్త! మణి నీళ్ళోసుకుందిట. మూడోనెల వచ్చిందిట" అన్నా

"నిజమే? ఎంత మంచివార్త చెప్పారండీ. ఇదిగో బామ్మగారూ," అంటూ లోపలకి వెళ్ళింది అందరకీ చెప్పడానికి. ఐదునిముషాల్లో మా అమ్మమ్మ చక్కావచ్చింది. "ఏరా శాస్త్రీ! జగం పెళ్ళాం నీళ్ళోసుకుందా?? అయితే నాకు మునుమనుమడన్నమాట!"

(ఇక్కడ మాఅమ్మమ్మ ని తమకు పరిచయం చేయడం భావ్యం అనుకొంటా.. ఆవిడ వయస్సు 95 ఏళ్ళు. అయినా ఏబై ఏళ్ళవాళ్ళలాగ మంచి చలాకీగా వుంటుంది. నాలుగో ఐదో పళ్ళు వూడాయేమో గాని, ఈ నాటికీ మంచి దంత పుష్టి వున్నావిడ. ఒకపూటే భోజనం చేసినా సుష్టుగా చేస్తుంది. జీర్ణం అవకపోవడం అంటూ లేదు. పూజలు, పునస్కారాలంటారా! ఆవిడకు అన్ని మంత్రాలు వచ్చు. గుళ్ళోకి వెడితే పూజార్లతో సమంగా మంత్రాలు చెప్తుంది. భారత దేశం లోని చాలా పుణ్యతీర్థాలు తిరిగి వచ్చింది. ఇప్పడు స్థూలంగా ఆవిడ అర్థం అయిందనుకొంటాను)

"అవును అమ్మమ్మా! జగం వుత్తరం రాసాడు."

"మంచివార్త చెప్పావురా! అది సరేగాని, పేవిళ్ళేమో! రోజు ఉదయం పరగడుపుని మాదీఫలరసాయనం ఒక చెంచాడు తాగమని రాయి. మరి సీమంతం గట్రా చెయ్యాలి గదా! ఏడోనెలలో పంపెయ్యమను. ఏకంగా పురిటికి వచ్చినట్టవుతుంది"

"పురుడు అక్కడేట. అక్కడయితే ఆదేశ పౌరసత్వం వస్తుందిట."

"అదేమిట్రా? పురుడు పుట్టింట్లో పోసుకోవద్దూ?? అక్కడ మన మంత్రసానులు దొరుకుతారా? "

"అమ్మమ్మా! అమెరికాలో అన్ని సౌకర్యాలు వున్నాయి. పురిటికి పదిహేనురోజులు ముందుగా మమ్మల్నిద్దర్నీ రమ్మనాడు. ఇదిగో ఖర్చులకి రెండువేల డాలర్లు కూడా పంపాడు."

"ఏమిటీ? పురుడు పొయ్యడానికి మీరిద్దరూ తయారవుతారా?? బాగుబాగు! పెద్దదాన్ని నేనుండగా తగుదునమ్మా అంటూ మీరిద్దరూ వెళ్ళడమేమిటి? నేనూ వస్తాను"

"ముతమ్మోయ్ ! అమెరికావెళ్ళాలంటే వీసా కావాలి" అంటూ ప్రవేసించాడు మామూడోవాడు గిరి "వూరుకోరా నీకన్నీ వేళాకోళాలు. నేనంత దద్దమ్మనుగాను. వీసెలు పదలాలు పోయి చాలాఏళ్ళయింది. ఇప్పుడన్నీ కిలోలు అని నాకు తెలీదనుకొంటున్నావా?"

"వీసెలు కావు అమ్మమ్మా! ఆ దేశం వెళ్ళాలంటే ఆ గవర్నమెంటు పర్మిషన్ ఇవ్వాలి. దానినే వీసా అంటారు. అందుకు కావలసిన కాగితాలు చిన్నాడు మాఇద్దరకోసం పంపాడు. మద్రాసు వెళ్ళి అప్లై చెయ్యాలి" అన్నా సముదాయింపుగా.

"దొరల దేశంలో నాకు ఎనుమనుమడు పుట్టబోతూంటే, నేను వాడికి స్వయంగా బంగారు వుగ్గు గిన్నెతో ఆముదం పెట్టొద్దూ?? నేనూ వస్తాను. అంతగా కావలిస్తే నా పొలం మీద వచ్చిన అయిపేజుపెట్టి నా టిక్కెట్టు కొను. ఎంతైనా ఫరవాలేదు. అలాగే తులం బంగారం పెట్టి వుగ్గుగిన్నె చేయించు. పనిలోపని ఒకనవరసు పెట్టి మణికి సంపెంగ పువ్వు సీమంతానికి చేయించు," అని గబగబా ఆర్డర్లు వేసేసింది.

"అమెరికా వెళ్ళడమంటే అంబాజీపేటో, అమలాపురమో వెళ్ళడం కాదు ముత్తమ్మమ్మా!" అన్నాడు గిరి

"మీరు వూరుకోండి. పెద్దావిడతో అస్తమానం వేళాకోళమేనా?" అంది గిరి భార్య లక్ష్మి.

"అల్లా చెప్పమ్మా లక్ష్మీనీమొగుడికి! వీడికి నేనంటేనే అలుసు."

"అవునండి పెద్దావిడకూడావుంటే మనకు ఎంతో ఆసరాగా వుంటుంది. మీరీవేళే చిన్నాడికి ఫోన్ చేసి ఆవిడకుకూడా కాగితాలు పంపమనండి. ఈలోగా ప్యాసుపోర్టుకి అప్లై చెయ్యండి," అని వత్తాసు పలికింది మా ఆవిడ. ఇకతప్పేదేముంది. పక్కింటి రావుగారి ఫోనులో చిన్నాడితోమాట్లాడా. వాడుకూడా సరే ఆవిడకు కూడా స్పాన్సరింగు కాగితాలు పంపుతానన్నాడు. ఈవార్త విన్న మా అమ్మమ్మ ఆనందానికి హద్దులు లేవు. "తాతపేరు పెట్టినందుకు వాడికన్నీ ఆయన పోలికలేవచ్చాయి," అని తెగ మెచ్చుకుంది.
చిన్నాడి దగ్గర్నుంచి వుత్తరం రావడం వల్లో, అమెరికావెళ్ళే చాన్సు వచ్చిందనో, శుభవార్తవిన్న సంబరం వల్లో ఆ రోజు పిండివంటలతో భోజనం సుష్టుగాచేసి పడక్కుర్చీలో కూర్చుని పంచాంగం చుస్తూ నిమ్మదిగా కునుకేసా.

---

ఒక్కకుదుపుతో మెలుకువ వచ్చింది. రైలు ఏదోస్టేషన్లో ఆగినట్టుంది. కింద బెర్తులమీద మా ఆవిడ, అమ్మమ్మ మాట్లాడుకుంటున్నారు. నన్ను చూడగానే మా ఆవిడ "లేచారా! త్వరగా వెళ్ళి మొహం కడుక్కురండి. వచ్చేదే కళ్యాన్ స్టేషనుట. " అంది. ముందు నేను ఎక్కడవున్నానా అని కొంచెం అయోమయంలో పడ్డా. క్రమేపీ ఒక్కొక్కటే

గుర్తుకు రానాగాయి. చిన్నాడ దగ్గరనుంచి అమ్మమ్మకు కూడా కాగితాలు రావడం, మేము మద్రాసు వెళ్ళడం, అక్కడ అమెరికన్ ఆఫీసులో వాళ్ళు మా అమ్మమ్మ అమెరికా వెళ్తోందని, పైగా ఎనుమనుమని పురుటికోసమని అదేదో చాలా గొప్ప విషయమైనట్లు ఆశ్చర్యంగా ఆవిడను చూడసాగారు. ఇల్లాంటి సంఘటన అమెరికాకే కొత్త అని, ఆవిడ అమెరికా రావడం తమకెంతో గొప్పగావుందని వీసా ఇచ్చే ఆఫీసరు అభినందించి బాన్ వాయేజ్ కూడా చెప్పాడు.

"ఏమిటి ఇంకామెలుకువ రాలేదా? అంది మా ఆవిడ. టైము ఉదయం 5-30 అయింది. లేచి గబగబా పళ్ళు తోముకొని పక్క బట్టలు చుట్టేసి సామాను ఒకచోటకి చేర్చాను. మార్రైలు దాదరు రైట్ టైముకే చేరింది. మేము సామాను దింపుకొని ప్లాట్ ఫారం మీదకు దిగేసరికి మా మేనత్త కొడుకు సోమయాజులు వచ్చాడు. వాడు బొంబాయి రైల్వేలో సీనియరు కమర్షియల్ ఆఫీసరు. దాదరు దగ్గర క్వార్టర్సులో వుంటున్నాడు.

"బావా వచ్చావా! అక్కా ఎల్లావున్నావు? ఇదిగో మామ్మకూడా వచ్చిందే! ఏమిటి వీళ్ళని విమానం ఎక్కించడానికి వచ్చావా మామ్మా?" అన్నాడు.

"కాదు అమ్మమ్మకూడా మాతో అమెరికా వస్తోంది" అన్నా

"ఏమిటి నువ్వు..నువ్వు అమెరికా వెళ్తున్నావా?" ఆశ్చర్యంగా అడిగాడు

"ఏమిట్రా చోద్యంగా అడుగుతున్నావ్ ..ఏం నేను అమెరికా వెళ్ళకూడదా? వెళ్ళలేనా? అందరకీ ఇదో తమాషా అయింది!" అని రుసరుసలాడింది అమ్మమ్మ

"అహ అదికాదు మామ్మా! నువ్వు ఈవయస్సులో అమెరికా వెళ్తున్నావంటే ఎంతో థ్రిల్లింగా వుంది మాకు," అని సర్దుకున్నాడు సోమయాజులు. వాడు ఉభయకుశలోపరి. ఇంకొకళ్ళని నొప్పించడు, అనవసరం గొడవల్లో తలదూర్చడు.

సామాను పట్టించుకొని వాడి క్వార్టర్సుకు వెళ్ళాము. వాడి భార్య సుందరి ఈవార్త విని మొదట ఆశ్చర్యపోయినా, తర్వాత తర్వాత అమ్మమ్మని హుషారు చెయ్యసాగింది.

"అమ్మమ్మగారూ! అమెరికాలో చలి ఎక్కువట. మీరు చన్నీళ్ళు, వేణ్ణీళ్ళూ అంటూ చేదస్తాలకి పోతే ఇబ్బంది పడతారు." అని హితబోధచేసింది

"ఫరవాలేదులేవే సుందరీ! ఎక్కడకి వెళ్ళితే అక్కడ వాతావరణానికి పరిస్తితులకు సర్దుకుపోవాలి మరి. ఇక మడీ ఆచారం అంటావా?? కృష్ణ కృష్ణ అని ఇన్ని పసుపు నీళ్ళు చల్లుకొంటే సరి," అంది ధీమాగా అమ్మమ్మ.

హమ్మ అమ్మమ్మా! ఇంట్లో నిప్పులు కడిగే నువ్వేనా ఈమాటలంటున్నది అనుకొన్నా

"అదిసరేగాని ఎల్లాగూ వెళ్తున్నారుగనుక, ఒక ఏడాది పాటైనావుండి మరీ రండి"

"వెళ్ళాక అక్కడ మనవాళ్ళందర్నీ చూసి మరీవస్తానేసుందరీ.! "

మేము న్యూయార్కు వెళ్ళే ఎయిరిండియా విమానం తెల్లవారు ఝామున 5-30కి.. అందుకని రాత్రి 12-30కల్లా సహారా విమానాశ్రయంచేరాము. బోర్డింగు ప్యాసులు తీసుకొని లగేజీ చెకిన్ చేసేసరికి రెండుగంటలయింది. లౌంజ్ లోకూర్చున్నాం. అరగంట గడిచేసరికి బిలబీల ఓ

పదిమందైతే వచ్చి చకచకా మాఅమ్మమ్మ ఫొటోలు తీయసాగారు.

"ఒరి మీయిల్లు బంగారంగానూ! ఈ అఘాయిత్యం ఏమిట్రా?" అని అరిచింది అమ్మమ్మ

"ఓ!మీరు తెలుగువారా? నేను పత్రికా విలేఖర్ని. మీరు ఈవయస్సులో ఎనుమనుమడికోసం అమెరికా వెళ్తున్నారని తెలిసి మిమ్మల్ని ఇంటర్వ్యూ చెయ్యడానికివచ్చాం. బామ్మగారూ! అమెరికా ప్రయాణం గూర్చి మీకెల్లాంటి అనుభూతి కలుగుతోంది?" అని అడిగాడో నడివయస్సు పెద్దమనిషి.

"శుభమా అని నేను నామునిమనుమడిదగ్గరకు వెళ్తూంటె, భూతాలంటారేమిట్రా నీనోరు పాడుగానూ!" అని కసురుకొంది అమ్మమ్మ.

ఇంతలో నేను కలగచేసుకొని, ఇంగ్లీషులో వాళ్ళకి అన్నివివరాలు ఇచ్చాను. ఆ వచ్చిన వాళ్ళలో న్యూయార్క్ టైంమ్స్ పత్రిక విలేఖరి కూడావుంది. మేము న్యూయార్కులో దిగగానే వాళ్ళ విలేఖరి వచ్చి అమ్మమ్మకి బొకే ఇచ్చి వెల్కం చెప్పి, ఇంటర్వ్యూ చేస్తాడుట, దయచేసి ఇతర పత్రికలవాళ్ళకి ఇంటర్వ్యూ ఇవ్వవద్దని ఆవిడ అభ్యర్ధన చేసింది.

"శాస్త్రీ! ఇంతకీ ఆ అమ్మాయి ఏమిటంటోంది?" అని అంది అమ్మమ్మ

"నువ్వు అమెరికాలో దిగగానే వాళ్ళ పత్రికవాళ్ళు వచ్చి నీకు ఏదో బహుమానం ఇస్తారుట. నువ్వు వాళ్ళకి తప్ప ఇంకెవరితోనూ మాట్లాడవద్దంటూంది." అన్నా

"నాతల్లే! నువ్వు ఎంతచక్కగా ఇంగ్లీషు మాట్లాడుతున్నావు! అల్లాగేనమ్మా! " అని ముచ్చటపడిపోతూ భరోసా ఇచ్చింది అమ్మమ్మ

ఎల్లాగైతేనేం సెక్యూరిటీ చెకింగు తదితర ఫార్మాలిటీసు అయ్యాక మేము విమానం ఎక్కడానికి కారిడారుగుండా వెళ్ళాము. విమానం గుమ్మం దగ్గర ఎయిర్ హొస్టెస్ మా అమ్మను సాదరంగా ఆహ్వానించి, ఎయిర్ ఇండియా బొమ్మ వున్న స్కార్ఫ్ ఒకటి ఇచ్చి స్వయంగా దగ్గరవుండి ఆవిణ్ణి ఆవిడసీటుదగ్గరకి తీసుకొని వెళ్ళి కూర్చోబెట్టి ఒక చిరునవ్వు నవ్వి శెలవుతీసుకొంది. దాంతో మా అమ్మమ్మ పొంగిపోయింది.

"ఒరే శాస్త్రీ! ఏమిటో అనుకొన్నా! ఎంతమర్యాదస్తుల్రా వీళ్ళు, " అని ఓ కాంప్లిమెంటు ఇచ్చేసింది. సరే మేముకూడా ఆవిడపక్క సీట్లలో కూర్చున్నాము.

విమానం బయల్దేరబోతున్నట్లు పైలట్ చెప్పగానే అందరం సీటు బెల్టులు బిగించు కున్నాము. హొస్టెస్ వచ్చి మా అమ్మమ్మకి స్వయంగా బెల్టు బిగించి మళ్లీ ఒకసారి మర్యాద పూర్వకంగా చిరునవ్వు నవ్విపెళ్ళిపోయింది. మా అమ్మమ్మ శ్రావ్యమైన గొంతుకుతో "ఆపదామప హర్తారం – ధాతారం సర్వ సంపదాం, లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమా మ్యహం, సర్వ మంగల మాంగళ్యే శివే సర్వార్ధ సాధకే, శరణ్యే త్రయంబకేదేవీ నారాయణ నమోస్తుతే," అని ప్రయాణానికి బయల్దేరబోతూ ఎప్పుడూ చదువుకొనే శ్లోకం చదివింది.

విమానం రన్ వే మీదకు వచ్చి ఆగింది. ఓ అయిదునిముషాలు గడిచాక వున్నట్టుండి రయ్ అంటూ ముందుకు అతివేగంగా పరిగెత్తసాగింది. దాంతో మా అమ్మమ్మ హడలిపోయి, "ఒరి మీదుంపలు తెగ! కాస్త నిమ్మళంగా పోనివ్వండర్రా! నాకు కళ్ళు తిరుగుతున్నాయి మీమొహాలుమండా!" అంటూ అరవసాగింది.

"ఫరవాలేదు అమ్మమ్మా! ఏం కంగారులేదు"

"ఏం ఫరవారా! నాకు వూపిరి ఆడ్డం లేదు వరే శాస్త్రీ నన్ను గట్టిగా పట్టుకో"

"కంగారు పడకు అమ్మమ్మా!" అంటు ఆమెను పట్టుకోవాలని పక్కకి తిరగబోయా

---

"ఏమిటండీ! సాయంత్రం అయిదయింది. ఇంకానిద్రేనా! ఆ ముచ్చె మాటలేమిటి? పైగా అమ్మా ఫరవాలేదంటున్నారేమిటి? ఏమన్నా కలగన్నారా?" అని మా ఆవిడ నన్ను కుదిపింది. కళ్ళు తెరిచా! ఎదురుగా మా ఆవిడ. ఒళ్ళో పంచాంగం.

"ఏమిటండీ అల్లా చూస్తున్నారు?" అని మళ్ళి అడిగింది మంచినీళ్ళగ్లాసు చేతికిస్తూ. కాసిని మంచినీళ్ళు త్రాగి, "అవునయ్యా! కలే" అని కూర్చోమని వచ్చిన కల చెప్పా.

"అయ్యో అనవసరంగా లేపేసాను మిమ్మల్ని. కలలో అయినా మీ అమ్మమ్మగారిని అమెరికా తీసుకు వెళ్ళేవారేమో. అర్ధాంతరంగా లేపేసా! పోని ఒక పని చెయ్యండి. రాత్రి పడుకోబోయేముందు ఈ కల నెమరేసుకోండి. ఆ తరువాయి అమెరికా వేళ్ళినట్టు కల గనండి. సరిపోతుంది." అంది మా ఆవిడ నవ్వుతూ

"నవ్వకే బాబూ! ఆవిడవి అసలే పాముచెవులు. విందంటే తూర్పార పెట్టేస్తుంది." అన్నా ఎందుకైనా మంచిదని లోపలకి తొంగిచూస్తూ.

దయచేసి మీరు ఎవ్వరూ ఈకల విషయం మా అమ్మమ్మకి చెప్పకండి పుణ్యం వుంటుంది. నన్ను తిట్టడమేకాదు, ఇల్లాంటి కల చెప్పినందుకు మిమ్మల్ని కూడా ఏమన్నా అనవచ్చు, తస్మాత్ జాగ్రత్త! అన్నట్టు ఈసారి తరువాయి కల గనక మా ఆవిడ అన్నట్టు వస్తే మీకు తప్పకుండా తెలియబరుస్తా. అంతవరకు శలవు

# కనువిప్పు
## జొన్నవిత్తుల రమాకాంత్

ATA 2008 Competitions
II Prize Winner
STORY
$100

మాలినిని బడికి పంపటమే తండ్రి రామారావుకు ఇష్టం లేదు. ఆడవాళ్ళకు చదువుదండగ, ఇంటి పనులు నేర్చుకొని ఇంటిని సంభాళించుకోగల్గితే చాలని అతని నమ్మకం. తన భార్య రత్నమాల చదువుకోవాలని ఎంత ఆశపడ్డా వాళ్ళవాళ్ళు పడనివ్వలేదు. కూతురి విషయంలో అట్లా జరగకూడదని, ఆమెను స్కూల్ కి పంపితీరాలని పట్టుపట్టింది. చెయ్యగల్గిందిలేక రామారావు కూతుర్ని స్కూల్ లో చేర్చక తప్పింది కాదు. క్రమక్రమంగా వృద్ధిచెంది కలువ కొలను ఇప్పుడు చిన్నపట్టణం స్థాయికి చేరింది. నాలుగు హైస్కూళ్ళు, రెండు కాలేజీలు ఏర్పడ్డై. ఆంధ్రులకు స్వంత ఇంటిమీద ఎంత మమకారమో, సినిమాహాళ్ళమీద కూడా అంతే వ్యామోహం. ఆ ఊళ్ళో ఐదారు సినిమాహాళ్ళు కూడా వెలసినై. స్కూల్ కి వెళ్ళేప్పుడూ వచ్చేప్పుడూ రంగుల పోస్టర్లను చూస్తూంటే పిల్లలమనసుల్లో ఏవేవో భావాలు చెలరేగుతూండేవి. ఆసినిమా చూడాలని ఆశక్తి పెరిగిపోతూ ఉండేది. సినిమాకు పంపమని పిల్లలడిగినప్పుడల్లా రామరావు కస్సుమంటూండేవాడు. మారాంచేసి తల్లినికూడగట్టుకొని నెలకో రెండ్నెల్లకో ఒక సినిమా చూడగల్గేవాళ్ళు. సినిమాలు చూస్తూ ఆకాశంలో తేలిపోతూండేవాళ్ళు. పెద్దవాళ్ళౌతున్న కొద్దీ ఊహల్లోనూ, ఉద్దేశ్యాల్లోనూ, ఆశయాల్లోనూ చాల మార్పులొస్తూండేవి. ఇటీవల ఒక ధియేటర్ లో వారానికి రెండు రోజులు ఇంగ్లీష్ సినిమాలు చూపించటం మొదలుపెట్టారు. వాటి పోస్టర్లు ఇంకా అందంగాను, మరింత ముచ్చటగాను, ఇంకాస్త ఆసక్తికరంగానూ ఉండేవి. కొత్తకొత్త తలపులు ఆశలు రేకెత్తిస్తూండేవి. మాలిని ఆ సినిమాలు చూడాలని చాల ఉబలాటపడుతూండేది. తల్లిమెత్తబడ్డా, తండ్రి ససేమీరానని అడ్డుకొనేవాడు. కూతురి విషయంలో ఉన్న ఆ పట్టుదల కొడుకు విషయంలో అప్పుడప్పుడు సడలుతూండేది. ఈ విభేదం మాలినికి అసలు మింగుడు పడేదికాదు. ఎన్నిసార్లు ఎంత రభస చేసినా ఫలితముండేది కాదు. కాని ఏం చెయ్యగలదు? సమాజమే స్త్రీని చిన్న చూపు చూస్తుంటే, వాళ్ళింట్లో జరుగుతున్నది ఎవరికి కొత్త? చాలమందీపరిస్థితులకు తలొగ్గి కాలం వెళ్ళతీస్తారు. మాలిని అగ్గి మీద గుగ్గిలమై పొయ్యేది.

తెలిసిన విషయాల గురించి అంతగా ఆలోచించక్కర్లేదు. తెలియని విషయాలు అట్టే ఆలోచనకు రావు. తెలిసీతెలియని విషయాలే మనసును వేధించుకుతింటై. మాలిని ఇంగ్లీష్ సినిమా పోస్టర్స్ చూస్తూ స్వప్న జగత్తులో విహరిస్తూండేది. "అమెరికా ఎంత బాగుంటుందో! అక్కడి వాళ్ళు ఎంత అందంగా ఉంటారో! అక్కడి జీవనం ఎంత సుఖంగా ఉంటుందో! అక్కడ స్త్రీపురుషుల మధ్య తారతమ్యం ఉండదనుకుంటాను. ఎట్లా ఉంటుంది? అంతా బాగా చదువుకొంటారాయె. పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో పని చేస్తారట...!! ఇదంతా స్కూల్ విజ్ఞానం. తోచీ తోచక, తెలిసీ తెలియక చెప్పుకొనే కబుర్ల సారాంశం. ఆలోచిస్తున్న కొద్దీ మాలినికి ఇంగ్లీష్ సినిమా చూడాలన్న కోరికతో పాటు అమెరికా వెళ్ళాలన్న కోరిక కూడా బలపడింది. కాని ఎట్లా?

మాలిని హైస్కూల్ చదువు పూర్తైంది. ఇక ఆలస్యంచెయ్యకుండా ఆమెకు పెళ్ళి చేసెయ్యాలని రామరావనుకున్నాడు. తండ్రికిచ్చిన మాట ప్రకారం మేనరికం కలుపుకోవాలని అతని చిరకాలవాంఛ. భార్య వద్దంటున్నా పెడచెవిన పెట్టాడు. దగ్గర చుట్టాల్లో పెళ్ళి చేసికొంటే సంతానం ఆరోగ్యంగా ఉండదని పత్రికల్లో చదివానని, స్కూల్ లో చెప్పారని మాలిని ఎన్ని విధాల

చెప్పినా పట్టించుకోలేదు. కలకాలం నుంచి రాని ముప్పు ఇప్పుడెందుకొస్తుందన్నాడు. సాంప్రదాయాల్ని ఎగతాళి చేసే ఆధునికులకేం తెలుస్తుంది వాటి బాగోగులు అని కొట్టిపారేశాడు. సంబంధం ఖాయం చేసికోవాలని చెల్లెలి దగ్గరకు వెళ్ళే ప్రయత్నంలో ఉండగా, దైవికంగా బావగారి దగ్గర్నుంచి కుమారుని పెళ్ళి శుభలేఖ వచ్చింది. రామారావు హతాశుడయ్యాడు. మాలినికి ఆ ముప్పు తప్పింది.

కలువ కొలనులో స్త్రీలకు ప్రత్యేకంగా కాలేజి లేదు. బాలబాలికలు కలసి చదువుకొనే కాలేజికి పంపటం రామరావుకు ఏమాత్రం ఇష్టంలేదు. మాలిని కాలేజిలో చేరుతానని పట్టుపట్టింది. కేవలం చదువు మీద ఆశక్తి మాత్రమే కాదు. రోజులో కొంతకాలమైనా క్లాస్ మేట్స్ తో సరదాగ గడుపుతూండవచ్చునని కూడ, సంబంధం ఎట్లాగూ కుదరలేదు గద, ఇంట్లో కూర్చోవటం కంటే చదువు కొంటూండటం మంచిదని తల్లి వాదించింది. పైగా స్త్రీవిద్యను ప్రోత్సహించేందుకు, ఆ యాడాదినుండి స్త్రీలకు కాలేజీలలో జీతం కూడ కట్టనక్కరలేదని ప్రభుత్వం రాయితీ కల్పించింది. మొత్తానికి మాలిని కాలేజిలో చేరింది. తండ్రి వివాహ ప్రయత్నం మరింత జోరుగ కొనసాగిస్తున్నాడు.

ఈ వివాహ సమస్య మాలిని ఒక్కత్తిదే కాదు. తనతోపాటు చదువుకొంటున్న బాలికల్లో సగంమంది ఇదే పరిస్థితిలో ఉన్నారు. కమలకి మాలినికి చిన్ననాటి నుంచి మంచి స్నేహం. అన్ని విషయాలూ ఒకళ్ళతో ఒకళ్ళు చర్చించుకొంటూండేవాళ్ళు. పెళ్ళి విషయం చాలాసార్లు మాట్లాడుకొన్నారు. కమలకు  చదువుమీద ఆశక్తి మెండు. కనీసం డిగ్రీ ఐనా పూర్తి చెయ్యాలని పట్టుదల. ఇంట్లోవాళ్ళకు పెళ్ళి చేసెయ్యాలని తొందర. మాలినికి చదువు మీద అట్టే శ్రద్ధ లేదు. ఆమె మొదటి కోరిక ఇంగ్లీష్ సినిమాచూడాలని, రెండవది అమెరికాకు ఒకసారైనా వెళ్ళి తీరాలని. కాని ఎట్లా? ఆమెకు మెరుపులాంటి ఆలోచన ఒకటొచ్చింది. తలిదండ్రులెట్లాగో పెళ్లి చెయ్యాలని తొందరపడుతున్నారు గద. అమెరికాలో ఉండే వాడ్నే పెళ్ళిచేసికొంటే ఇద్దరి ఆశయాలూ తీరుతైగా!! ఔను. అట్లాగే చెయ్యాలి. అమెరికాలో ఉండే వాడ్నిమాత్రమే పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించు కొన్నది. తల్లికి చెప్పింది. అమెరికా సంబంధానికి వాళ్ళు తూగలేరని, వారి శక్తికి మించినదని, ఆకాశంలో గాలి మేడలు కట్టుకోవద్దని కూతురికి బోధించింది. ఏ విధంగానైనా సాధించాలన్న కూతురి ఆరాటం మటుకు ఏమాత్రం తగ్గలేదు. వినగా వినగా తల్లి కాస్త మెత్తబడ్డది. తండ్రితో చెప్పింది. తన స్తోమత మాట అలా ఉంచి, అంత దూరాన, తనకు ఏ మాత్రం పరిచయం లేని ప్రదేశానికి కూతుర్ని కాపురానికి పంపటం, తనకిష్టం లేదని చెప్పాడు.

మాలిని మాత్రం శతవిధాల ఆలోచిస్తూనే ఉండింది. ఇంతలో కమలకొక సంబంధమొచ్చింది. పిల్లవాడు M.B.B.S. అతడు చేస్తున్న రిసెర్చిని గుర్తించిన ఒక అమెరికన్ సంస్థ, ఆ రీసెర్చ్ కొనసాగించటానికి స్కాలర్ షిప్ ఇచ్చి ఆహ్వానించింది. నెలరోజుల్లో వెళ్ళాలి. కాని అతని తలిదండ్రులు పెళ్ళి చేసికొంటే కాని కొడుకును వెళ్ళనివ్వమన్నారు. తనక్కాకపోయినా తన స్నేహితురాలికైనా అమెరికా వెళ్ళే అవకాశం వస్తున్నది కదానని మాలిని సంతోషించింది. కాని కమలకు అప్పుడే పెళ్ళి చేసికోవటం ఏ మాత్రం ఇష్టంలేదు. ముందు డిగ్రీ పూర్తి చెయ్యాలని ఆమె పట్టుదల. కాని ఆడపిల్ల మాట వినిపించుకొనేదెవరు? లక్ష్యపెట్టేదెవరు? మొత్తుకొంటున్నా వినకుండా పెళ్లి చూపులేర్పాటు చేసారు. కమల వాళ్ళందరికి నచ్చింది. ఇంకేం! ముహూర్తాలు పెట్టుకొనేందుకు సంసిద్ధులయ్యారు. పురోహితులతో చర్చిస్తున్నప్పుడు బయటపడ్డది, వాళ్ళది, వీళ్ళదీ నాడి ఒకటి కాదట! కమల తండ్రిని చాందసం పట్టుకొని  ఇంకా ఏడ్పిస్తున్నది. అన్ని విధాలయోగ్యమనుకొన్న సంబంధాన్ని కేవలం నాడిబేధం కారణంగా వదిలేసుకొన్నారు. తండ్రి ఛాందసం తనకీవిధంగా ఉపయోగపడ్డందుకు కమల చాల సంతోషించింది. జరిగినదంతా స్నేహితురాలికి చెప్పుకుంది. వాళ్ళిద్దరూ ఎంతో ఆనందించారు.

"కమలకు ఆ సంబంధం కుదిరిందా " అని కూతుర్నడిగింది రత్నమాల. "లేదు. తప్పిపోయింది. నాడీ బేధం పట్టింపువచ్చింది" అని సంతోషంగా మాలిని బదులు చెప్పింది.

ర: అదేమిటే! స్నేహితురాలికి సంబంధం తప్పిపోయిందంటే విచారిస్తారు కాని సంతోషిస్తారుటే ఎవరైనా?

మా: కుదరాలనుకొన్న సంబంధం తప్పిపోతే విచారిస్తారు. కమల పెళ్ళొద్దని, డిగ్రీ పూర్తి చేస్తానని ఎంత మొత్తుకొన్నా వినిపించుకోకుండా బలవంతాన పెళ్ళి చెయ్యాలని సంకల్పించారు. మంచి పనైంది.

అకస్మాత్తుగా మాలినికి మెరుపులాంటి ఆలోచన ఒకటొచ్చింది. తనకూ పెళ్ళి చెయ్యాలని తలిదండ్రులు ప్రయత్నిస్తూనే ఉన్నారాయె. తనకూ అమెరికా వెళ్లాలన్న పట్టుదల. ఈ సంబంధం తనకు కుదిరితే అందరూ సంతోషిస్తారు గదానని తోచింది. తనకు చదువుమీద కాని పెళ్ళి మీద కాని వ్యామోహం లేదు, అయిష్టత లేదు. తనను పట్టుకుపీడిస్తున్న బలమైన కోరికల్లా అమెరికా మాత్రమే. ఇది తనకోసమే భగవంతుడు కల్పించిన అవకాశం కాబోలు. వెంటనే తల్లికి చెప్పింది. తల్లి చాల ఆశ్చర్యబడ్డది.

ర: మనకెట్లాకుదురుతుందే ఆ సంబంధం!

మా: ఏం? ఎందుకు కుదరకూడదు? నేను కమలంత అందంగా లేనా?

ర: అందం సంగతికెమొచ్చె, పెళ్ళికి అదే ప్రధానమైతే ప్రపంచంలో సగం మందికి పెళ్ళయ్యేదే కాదు.

మా: మరింకేం కావాలి?

ర: బోలెడన్ని కావాలి. సాంప్రదాయాలు, పట్టింపులు, గొంతెమ్మ కోరికలూ చాల ఉంటై.

మా: ఇవన్నీ ఎప్పుడూ ఉండేవేగా.

ర: ఉండేవే. అందుకే అన్ని ఆలోచించి సంబంధాలు కుదుర్చుకొంటారు. వళ్ళోపెడుదునా, దడిలో పెడుదునా అని తొందరపడితే అయ్యేది కాదు.

మా: ఆ ఒక్క ఆటంకం రాకపోతే కమల పెళ్ళి క్షణాల్లో జరిగిపోయ్యేది కదూ. నెల రోజుల్లో అతను అమెరికా వెళ్ళాలిట. వాళ్ళు తొందరపడుతున్నారు. నాన్నతో చెప్పమ్మా, ప్రయత్నిస్తే మనకు కుదరవచ్చని నా కనిపిస్తున్నది.

ర: ఓసి నీ ఇల్లు బంగారంకానూ! వద్దు వద్దంటూనే ఎంత పథకం ఆలోచించావే! నువ్వింకా చిన్నపిల్లవే అనుకొన్నాం సుమా!

కూతురి ఆలోచన తల్లికి సమంజసంగానే తోచింది. భర్తకు నచ్చచెప్పి పురికొల్పింది. త్వరపడమని బలవంతపెట్టింది. స్త్రీ ప్రోద్బలం ఉంటే ఏ పని సాధ్యపడదు? ఇరుపక్షాల వాళ్ళూ అవసరమైన సర్దుబాట్లకంగీకరించి పది రోజుల్లో మాలినికి రవికి పెళ్ళి జరిపించేశారు.

పెళ్ళైం తరువాత రవి వారంపదిరోజులు అత్తవారింట్లోనే ఉండిపొయ్యాడు. మాలిని భర్తను కోరిన మొదటి కోరిక ఏమిటో తెలుసా? ఇంగ్లీష్ సినిమాకు తీసుకెళ్ళమని. ఆ శనివారం సాయంత్రం తలిదండ్రులతో విజయోత్సాహంతో సగర్వంగా చెప్పింది. ఇంగ్లీష్ సినిమాకు వెళుతున్నామని. వాళ్ళు నవ్వుకొన్నారు. తరువాత పంపిస్తారో లేదోనని భర్తతో వీలైనన్ని సినిమాలకెళ్ళింది.

పాస్ పోర్ట్, వీసా రావటానికి తప్పనిసరియైన వ్యవధి మాలినికి దుర్భరంగా ఉండింది. చదువంటే అసలే శ్రద్ధ అంతంతమాత్రం, ఇప్పుడు కాలేజికి లాంఛనంగా, కేవలం కాలక్షేపానికి మాత్రమే వెళ్తున్నది. ఇంతలో పరీక్షలొచ్చినై. ఏం రాసిందో ఏమో, తనూ ఇంటర్ పాస్ ఐంది. ఎట్టకేలకు వీసా కూడ వచ్చింది. తీరుతుందో లేదోననుకొన్న తన జీవితాశయం ఎట్టకేలకు నెరవేరింది. ఆమె అమెరికాలో అడుగుపెట్టింది. ఆమె ఆనందానికి అవధులుల్లేవు.

తండ్రి బలవంతం మీద పెళ్ళి చేసికొన్నా రవి భార్యను ఆపేక్షగాను బాధ్యతాయుతంగాను చూచుకొంటున్నాడు. పగలంతా రిసర్చ్ వ్యవహారాల్తో గడిపినా, ఆ తరువాతంతానూ, శని ఆది వారాల్లోనూ మాలినితోనే గడిపేవాడు. ఆ పట్టణంలోనూ దగ్గరున్న ఊళ్ళల్లోను చూడతగ్గ ప్రదేశాలకు మాలినిని తీసికెళ్తూండేవాడు. మధ్య మధ్య మిత్రులింటికి పార్టీలకని గుళ్ళు గోపురాలకని కూడా వెళ్ళేవాళ్ళు. మిత్రులు వీళ్ళింటికొస్తూండేవాళ్ళు. సినిమాలు సరేసరి. అడపాదడపా చూసొస్తూనే ఉండేవాళ్ళు. పైగా T.V.లో కూడా సినిమాలూ సీరియళ్ళు వస్తూనే ఉండేవి. మొదట్లో బొమ్మలు చూస్తూ సందర్భాన్నిపట్టి అర్థం చేసుకోవాల్సొచ్చేది. నిదానంగా, సాధారణ శైలి లో మాట్లాడే భాష కొంచెం కొంచెంగా అర్థమవటం మొదలు పెట్టింది. కొన్ని నెలలు సరదాగానే గడచిపోయింది. సందర్శించటానికి దరిదాపుల్లో కొత్తప్రదేశాలు ఎంతకాలం వస్తై! పోను పోను రవికి రిసర్చ్ వత్తిడి పెరిగింది. ఎక్కువ సమయం గడపాల్సొస్తున్నది. ప్రొద్దున తొందరగా వెళ్ళి సాయంత్రం ప్రొద్దు పోయింతరువాత రావటం మొదలు పెట్టాడు. అప్పుడప్పుడు శనివారం కూడ కాస్సేపు వెళ్ళిరావల్సొచ్చేది. మాలినికి ఇంతకాలం ఒంటరిగా గడపటం విసుగొస్తున్నది. ఆట్టే మార్పు లేని T.V. ప్రోగ్రాములు చూసీచూసీ మొహంమొత్తింది. లెబొరేటరీకి వెళ్తే ఇల్లు, భార్య గుర్తుకు రావని ఎన్నోసార్లు దెప్పిపొడిచేది. రవి శాంతంగా నచ్చచెప్తూండేవాడు. తనాదేశం వచ్చింది ఈ రిసర్చ్ కోసమేనని. ఒక తరగతి హెపటైటస్ వ్యాధిని గూర్చి నిశితంగా పరిశోధించి దాని నిర్మూలనకు మార్గాలు అన్వేషించటమే తన జీవితాశయమని, ఓర్పుతో అర్థం చేసికొని సహకరించమని చెప్పకొనేవాడు. అక్కడి పని ఎంత తొందరగ పూర్తైతే అంత త్వరగా తన దేశం తిరిగిపోవచ్చునని సమాధానపరిచేవాడు. మాలిని ఊహిస్తున్న పరిష్కారం, తిరిగి స్వదేశానికి వెళ్ళిపోవాలన్నది మాత్రంకాదు! విశ్వప్రయత్నం చేసి అమెరికా వచ్చింది. ఇది వదిలేసుకొటానికా? రవి ఇంకొక సలహా కూడ ఇచ్చాడు. వచ్చే సంవత్సరం ఏ కోర్స్ లో నైనా చేరమని. చదువు మీద మొదట్నుంచి అంతంతమాత్రం ఆశక్తేనాయె. పైగా కాలేజి మానేసి రెండేళ్ళు దాటింది. ఇప్పటికీ ఇంగ్లీష్ మాట్లాడలేదు. అసలు నేర్చుకొందామని ప్రయత్నమే చెయ్యలేదు. ఏ కోర్సులో చేరినా తన వాలకం చూచి తోటి విద్యార్థులు కాకులు పొడుచుకు తిన్నట్లు గేలిచెయ్యరూ? అమ్మో! ఆ పద్ధతి అసలే గిట్టదు. మరి ఎట్లా? అమెరికా గురించి సినిమా నేర్పిందల్లా, అదొక స్వంతంత్ర దేశమని, స్త్రీ పురుషులకు సమాన హక్కులుంటాయని, అందరూ స్వేచ్ఛగా బాధ్యతలు బాదర బందీలు లేకుండా సీతాకోకచిలుకలల్లే విహరిస్తూండవచ్చునని మాత్రమే. ఏ దేశంలోనైనా, పొట్టనిండడానికి కష్టపడి పనిచేయాల్సొస్తుందన్నా ఊహ రాలేదు.

అసలామె అమెరికా చేరుకోవటం మాత్రమే ఆలోచించింది కాని తరువాత సంగతి, అక్కడ జీవనం సంగతి ఆలోచించనే లేదు.

రోజులు గడచిపోతున్నై. రవికి పని వత్తిడి అధికమౌతూండింది. మాలిని సాధింపులు మూతిముడుపులూ కూడ పెరిగిపోతున్నై. రవి ఓర్పుతోనూ సహనంతోనూ భార్యను బుజ్జగిస్తూండేవాడు. ఇంతలో వాళ్ళ పెళ్ళిరోజొచ్చింది. క్రితం యాడాది మిత్రులను, తోటి రిసర్చర్లను పిలిచి ఘనంగా పార్టీ జరిపారు. అందరూ

వెళ్ళేటప్పటికి బాగ పొద్దుపోయింది. ఇద్దరూ అలసిపొయ్యారు. టేబుల్ సర్దుకోవటం, ప్లేట్లు కడుక్కోవటం కూడా వాయిదా వేసి ప్రక్కమీద వ్రాలారు. వాళ్ళ ప్రాణాలు ఎటో వెళ్ళిపోయినై. అది గుర్తుంచుకొని ఈ సారి మాలిని పార్టీ తలపెట్టలేదు. ఆ రోజు కేవలం వాళ్లిదరే జరుపుకోవాలని నిశ్చయించింది కాని అది బుధవారమైంది. రవి తప్పనిసరిగా లాబ్ కి వెళ్ళాల్సిన పని ఉందని నచ్చచెప్పాడు. నాలుగ్గంటలకల్లా వచ్చేస్తానని మాటిచ్చాడు. భార్య ఎంపిక చేసిన సినిమాకు టిక్కెట్లు రిజర్వ్ చేశాడు. తరువాత ఆ ప్రాంతాల్లోనే డిన్నర్ చేసి సరదాగా కాలం గడపాలని అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసుకున్నారు.

తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తుందంటారు. అప్పటివరకు సహకరించిన దైవం ఈ సారి మాలినికి వ్యతిరేకించింది. అక్కడి హాస్పటల్ లో పేషెంటొకరు రవి రీసెర్చ్ చేస్తున్న తరగతి హెపటైటస్ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిసింది. అటువంటి పేషెంట్ ఆ దేశంలో దొరకటం అరుదు. రిసర్చర్స్ అందరూ ఎంతో సంతోషించారు. హటాహుటిగా రిసర్చ్ టీమ్ అందరూ అక్కడకు వెళ్ళి ఏవో శాంపుల్స్ సేకరించటం, టెస్టు, ఎక్స్‌పరిమెంట్లు చెయ్యటం మొదలు పెట్టారు. తలవని తలంపుగా లభించిన ఈ అవకాశం వాళ్ళు చేస్తున్న రిసర్చ్ కి చాల అనుకూలంగా ఉపయోగపడుతుందని అంతా సంతోషించారు. సుసీ అనే అమెరికన్ అమ్మాయి కూడ రవితో పాటు ఆ విభాగంలోనే రిసర్చ్ చేస్తున్నది. లీడ్ ప్రొఫెసర్‌కు, ఈ ఇద్దరి రిసర్చ్ అసిస్టెంట్స్ కు తిండి తిప్పలు లేకుండా అబ్జర్వేషన్స్, ఎక్స్‌పరిమెంట్లు, డిస్కషన్లుతో ప్రొద్దు పొయ్యేదాక లాబ్ లోనే ఉన్నారు. ఫోను వచ్చినా ఎవరికి చెప్పవద్దని శాసించారు .... అలసిపోయి సొలసి పోయి ఇల్లు చేరుకొన్నాడు రవి. తమ పెళ్లిరోజు మాట కాని, భార్యకిచ్చిన మాట కాని ఇల్లు చేరేదాక గుర్తే రాలేదు. మాలిని రవిని చూడంగానే భగ్గుమన్నది. నానామాటలూ అన్నది. తన సంతోషాన్ని సర్వనాశనం చేశాడని వినిపించింది. రవి అన్ని మాటలూ ఓర్పుతో విన్నాడు. తప్పు తనదేనని ఒప్పుకున్నాడు. కాని దానికి బలమైన కారణం ఉండిందని, తన జీవితాశయం నెరవేరటానికి బంగారమంతటి అవకాశం లభించిందని, అందువల్ల లాబ్ లోనే ఉండి పోవాల్సొచ్చిందని భార్యతో పరిపరి విధాల నచ్చచెప్పాడు. ఆరోజు చేద్దామనుకొన్నవన్నీ ఆ వారాంతంలో తప్పక చేద్దామన్నాడు. శతవిధాల బ్రతిమాలుకొని భార్యను శాంతింపచేసాడు. ఆవారాంతం వాళ్ళు చాల ఆనందంగ గడిపేశారు.

నీల్ M.S చేసి ఆ ఊళ్ళోనే ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తుండేవాడు. ఒక పార్టీలో కలిసాడు. అతనూ తెలుగువాడు కావటంతో రవి మాలినిలతో మాట కలిసింది. పరిచయం పెరిగింది. స్నేహం ఏర్పడ్డది. పైగా నీల్ ప్రవర్తన, మాటలు, వ్యక్తిత్వము, ఎదుటివాళ్ళను ఆకర్షించి తేలికగా మెప్పుపొందించేవి. అతడు ఎవరితోనైనా చెలిమి చేసికోగలడు. రవిక మాలినిలకు తరువాత తరువాత చాల పార్టీలలో కలసాడు. స్నేహం బలపడింది. మూడు నెలల క్రితం వాళ్ళ కంపెనీ డౌన్ సైజ్ చెయ్యటంలో, అతడు ఉద్యోగం కోల్పోయాడు. వేరే ఉద్యోగం కోసం శతవిధాల ప్రయత్నం చేస్తున్నాడు. ఇంకా ఏదీ సాధ్యపడలేదు. పొద్దు పుచ్చటానికి మిత్రుల ఇళ్ళకు పోతూండేవాడు. వాక్చాకచక్యంతో అందర్నీ ఆకట్టుకొనేవాడు. ఈ మధ్య రవి వాళ్ళింటికి కూడ తరచు వెళ్ళటం మొదలుపెట్టాడు. సరదాగా కాలం గడుపుతూండేవాడు.

హాస్పటల్ లో ఆ పేషెంట్ సంగతి తెలిసినప్పట్నుంచీ రవి రిసర్చ్ ఊపందుకొన్నది. వాళ్ళ టీమ్ పరిపరి విధాల టెస్టు, ఎక్స్‌పరిమెంట్లు, ఇన్వెస్టిగేషన్సు మొదలు పెట్టారు. దానితో లాబ్ కు ఏ వేళ పడితే ఆ వేళ వెళ్ళాల్సి వచ్చేది. పని వత్తిడి, తన అంకితభావము కారణంగా రవి ఇంటిలోను భార్యతోనూ కాలం గడిపే అవకాశం సన్నగిల్లింది. మాలినికి బొత్తిగ ఏమీ తోచకుండా పోయింది. రోజులు గడపటం కష్టంగా ఉంది. విసుగు కోపమూ పెరిగిపోయినై. కొన్నాళ్ళు కష్టపడితే తన

అనుకొన్నది సాధించగలుగుతానని, తన ధ్యేయం నెరవేరుతుందని రవి భార్యకు చెప్పాడు. ఆమెకు ఏంచెయ్యాలో ఏమో బొత్తిగ అర్థం కావటల్లేదు. రవి ఉన్నప్పుడు లేనప్పుడు కూడ నీల్ వస్తూ పోతూండేవాడు. రవి లేనప్పుడొస్తే, ఇంకా రాలేదా రవి, ఒంటరిగా మీకు పొద్దెట్లా పోతున్నదోనని పరామర్శించేవాడు. తెలుగులో మాట్లాడుకోటానికి ఒక మనిషంటూ దొరికాడు గదానని ఆమె సంతోషించేది. అతనితో కబుర్లు చెప్పకొంటున్నంత కాలమూ సరదాగానే గడచి పోయ్యేది.

తమ పరిశోధనలను క్రోడీకరించి రిపోర్ట్ సమర్పించవలసిన గడువు సమీపిస్తున్నది. ఇంకా ఒకటి రెండు రిజల్ట్స్ తెలియాల్సుంది. వాటిననుసరించి కొన్ని ఎక్స్‌పరిమెంట్లు, కొన్ని ఇన్వెస్టిగేషన్లు పూర్తి చెయ్యాలి. తరువాత రిపోర్ట్ తయారు చెయ్యాలి. థీసిస్ కూడ సబ్మిట్ చెయ్యాలి. అది అప్రూవ్ ఐతే తనకు సుసి కీ పి.హెచ్.డి. ఇస్తారు.

అది ఫిబ్రవరి నెల. ఇది నాలుగేళ్ళు ఎదురు చూస్తే వచ్చిన నెల. మాలిని పుట్టిన రోజు 29 వతారీకు వెంట తెచ్చిన నెల. ప్రతి ఏడూ ముందు రోజో వెనుక రోజో చేసికొంటున్న పుట్టిన రోజు పండుగ. నాలుగేళ్ళకొకసారి అదె రోజు చేసికొనే అదృష్టం కలసొస్తుంది. రానున్నది మొట్ట మొదటిగా అమెరికాలో తాను జరుపుకోబోతున్న వేడుక. వారం రోజుల క్రితమే రవికి చెప్పి ఉంచింది, ఆనాడు మరే పనీ పెట్టుకోరాదని. రవి సదుద్దుశ్యంతోనే మాటిచ్చాడు. కాని విధి వక్రీకరించింది.

రాలేదు రాలేదు అనుకొన్న రిజల్ట్స్ 29 ప్రొద్దున్నే వచ్చినై. రవి, సుసి, వాళ్ళ ప్రొఫెసరు ఆ రోజంతా లాబ్ లోనే గడిపారు. శరీరము మెదడు అలసిపోయి పని చెయ్యటం నిరాకరించిన తరువాత ఆ రోజు అక్కడికి ఆపి, ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళారు.

లంచ్ కే ఇంటికొస్తానన్న రవి ఎంత సేపటికి రాలేదు. ఫోన్ చేస్తే ఎవరూ ఎత్తటల్లేదు. మాలిని చిందులు తొక్కుతున్నది, "నాలుగేళ్ళకొకసారి ఒచ్చే భార్య పుట్టిన రోజు కంటే ఎక్కువదా ఆ లాబ్ లో పని? ఇవ్వాళ్ళ కాకపోతే రేపు చేసికోరాదా? అసలాయనకు నేనంటే లక్ష్యం లేదు, ప్రేమ లేదు .... ఏదో తండ్రి పోరుపడలేక చేసికొన్న పెళ్ళి కాని నన్ను కోరుకొని చేసికొన్న పెళ్ళా ఏమన్నన్నా? ఎన్నో సార్లు చెప్పనే చెప్పారు ఆ రిసెర్చ్ కోసమే అమెరికా వచ్చానని. నేనెందుకు నేనేమైపోతే తనకేంపట్టింది! " ఇట్లాంటి ఆలోచనాపరంపరలు సాగి పోతూనే ఉన్నై. ఒక చోటు నిలువ లేక కాలుకాలిన పిల్లిలాగా అటూ ఇటూ తిరుగుతున్నది. భర్తతో కలసి భోజనం చేద్దామనుకొని అప్పటి దాక తనూ తినలేదు..." సినిమా టైమ్ కూడా కావస్తున్నది. రిజర్వ్ చేసిన టిక్కెట్లు వృదా కావాల్సిందేనా! ఈసారి నా పుట్టిన రోజు ఇంత లక్షణంగా తయారైందేమబ్బా .. అదుగో ఏదో మోగింది. ఔను అది డోర్ బెల్. అమ్మయ్య! ఎట్లాగైతేనేం ఇంత కాలానికి ఇల్లు గుర్తొచ్చిందన్నమాట!" అనుకొంటూ తలుపు తెరచింది. ఆ వచ్చింది రవి కాదు, నీల్. హతాశురాలై నిర్ఘాంతపోయింది. అమెను చూచి నివ్వెరపోతూ నీల్, "మరెవర్నో ఎక్స్పెక్ట్ చేస్తున్నారనుకొంటాను?" అన్నాడు. కాస్త తేరుకొని మాలిని అన్నది, "మామూలే... రవింకారాలేదు....రండి లోపలికి." నీల్ లోపలికొస్తూ, " ఏం..... తొందరగా వచ్చేస్తానన్నారా ఏం ఈ పూట?" అంటూ సోఫాలో చతికిలపడ్డాడు. మాలిని సమాధానం చెప్పలేదు. ఆమె మనసులో ఆగ్రహము, ఆవేశముతో పాటు ఒక కొత్త ఊహ చెలరేగింది. ఆవహించింది. ప్రేరేపించింది. హటాత్తుగ అన్నది," నీల్ గారూ! ఈ సాయంత్రం ఏం చేస్తున్నారు?" నీల్ ఆశ్చర్యబడ్డాడు. ఐనా తొణక్కుండా సమాధానం చెప్పాడు, " ప్రత్యేకంగా చేస్తున్నదేమిలేదు."

మా: ఐతే సినిమాకొస్తున్నారా నాతో?... టిక్కట్లు రెడీ గా ఉన్నై.

నీల్ నిరుత్తరుడైనాడు.

మా:.... మీకిష్టం లేకపోతే పోనీలెండి. పరవాలేదు.